RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 96 బుధవారం 19 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధం





- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్స్ రీజనల్ మీటింగ్
- పాల్గొన్న కేంద్రమంత్రి ఖట్టర్, సీఎం రేవంత్‌రెడ్డి
- డిజిటల్ యూనివర్సిటీగా బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్స్ రీజనల్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో అవగాహన ఒప్పందంకుదుర్చుకుంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని - మిగతా 2 లో


## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి




- మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటారని ఆరోపణ
- అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిరుగుతున్నారని విమర్శ
- అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులంటూ ఫైర్

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి

- దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్న సీఎం



దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి - మిగతా 2 లో

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు
- కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్
- హిడ్మా స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం



మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు.

- మిగతా 2 లో

## తిరుమలలో 10 రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు

- సీఎం చంద్రబాబు ఆదేశాలతో సామాన్య భక్తులకు ప్రాధాన్యం
- మొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు
- అన్నమయ్య భవన్‌లో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన వైకుంఠద్వార దర్శనాలపై కీలక చర్చ
- పరకామణి చోరీ కేసుపై మరో కేసు నమోదుకు తీర్మానం



శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త అందించింది. ఈ ఏడాది వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని - మిగతా 2 లో

## క్లౌడ్‌ఫ్లేర్ నెట్‌వర్క్‌లో సమస్య

- ప్రపంచవ్యాప్తంగా ఎక్స్, వెబ్ సేవలకు అంతరాయం
- ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన ఎక్స్ (ట్విట్టర్) సేవలు
- భారత్‌లో వేల మంది యూజర్లకు తప్పని ఇబ్బందులు
- క్లౌడ్‌ఫ్లేర్ నెట్‌వర్క్‌లో సమస్యే కారణమని వెల్లడి
- ఫీడ్, లాగిన్, సర్వర్ కనెక్షన్ సమస్యలపై ఫిర్యాదులు
- ఔటేజ్‌ను గుర్తించినట్టు తెలిపిన క్లౌడ్‌ఫ్లేర్




## సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారికి శుభవార్త




- ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు
- పీఎం ఆవాస్ యోజన కింద రూ. 2.5 లక్షల ఆర్థిక సాయం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో వివరాల నమోదుకు అవకాశం
- నవంబర్ 30వ తేదీని తుది గడువుగా నిర్దేశం
- సీఎం చంద్రబాబు సంకల్పాన్ని నెరవేరుస్తున్నామన్న రఘురామ

సొంత స్థలం లేదా ప్రభుత్వం కేటాయించిన పట్టా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రూ. 2,50,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఒక ప్రకటనలో తెలిపారు."ప్రజలందరికీ నా విజ్ఞప్తి. సొంత స్థలములో లేదా ప్రభుత్వం నుంచి - మిగతా 2 లో

# ఏపీలో మావోయిస్టుల అలజడి

- 5 జిల్లాల్లో 50 మందికి పైగా అరెస్ట్
- ఏపీలో 50 మందికి పైగా మావోయిస్టులు అరెస్టు
- ఏకకాలంలో 5 జిల్లాల్లో మావోయిస్టుల కోసం పోలీసుల సోదాలు
- ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్లు సమాచారం
- ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్



ఆంధ్రప్రదేశ్‌లో చాలాకాలం తర్వాత మావోయిస్టుల అలజడి రేగింది. ఆపరేషన్ కగార్‌తో వరుస ఎన్ కౌంటర్లు, అగ్రనేతల మృతితో ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్ వైపు వచ్చారన్న సమాచారంతో కొంతకాలంగా పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఏకకాలంలో రాష్ట్రంలోని అల్లూరి, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ఇంటెలిజెన్స్, ఆక్టోపస్ బృందాలు ఆపరేషన్ చేపట్టాయి. ఇప్పటి వరకు విజయవాడలో 28, కాకినాడలో 2, ఏలూరులో 15 మందిని మిగతా ప్రాంతాల్లో మరికొంతమందితో కలుపుకుని మొత్తంగా రాష్ట్రంలో 50 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేశారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టు డంప్‌ల కోసం గాలింపు కొనసాగుతుంది. హిడ్మా డైరీ ఆధారంగా - మిగతా 2 లో

## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా



- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్
- ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపు
- పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం

- మిగతా 2 లో

# సంపాదకీయం

## విశ్వసనీయత లేని విచారణ!



అందరూ అనుకున్నట్టే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశంలోని 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్' సోమవారం మరణశిక్ష విధించింది. ఆమెతోపాటు అప్పటి హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కు సైతం ఇదే శిక్ష పడింది. నిరుడు ఆగస్టులో విద్యార్థి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డాక ఆమె బంగ్లా వదిలి మన దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పుడామెను తమకు అప్పగించాలంటూ తాత్కాలిక ప్రభుత్వం మన ప్రభుత్వాన్ని కోరింది. అధికారంలో కొనసాగాలన్న లక్ష్యంతో హసీనా అనేక అవకతవకలకు పాల్పడటం, వ్యతిరేకుల్ని జైలుపాలు చేయటం, న్యాయమైన ఉద్యమాలను సైతం ఉక్కుపాదంతో అణిచేయటం వాస్తవం. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్నవారి తీరుతెన్నులు కూడా ఏమంత మెరుగ్గా లేవు. 'పేదవాళ్ల బ్యాంకర్'గా పేరు తెచ్చుకుని 2006లో నోబెల్ బహుమతి సాధించిన ఆర్థికవేత్త మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధాన సలహాదారుగా ఉంటున్నారు. కానీ ప్రభుత్వ పగ్గాలు ఆయన చేతుల్లో ఉన్న దాఖలా కనబడదు. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వంలో మతతత్వ వాదుల ప్రాబల్యం పెరిగింది. మైనారిటీ హిందువులకూ, మహిళలకూ, హసీనా హయాంలో బాధ్యతలు నిర్వర్తించిన నేతలకూ, ఉన్నతాధికారులకూ గడ్డు పరిస్థితులేర్ప డ్డాయి. ఆఖరికి న్యాయమూర్తులుగా పనిచేసినవారిని సైతం వేధించి, రాజీనామాలు చేయించారు. ఆరోపణలొచ్చినప్పుడల్లా అవి అవాస్తమని ప్రకటించటం తప్ప యూనస్ చేసిందేమీ లేదు. బహుశా ఇలాంటి పరిణామాల వల్ల కావొచ్చు... యూనస్‌కు హోంశాఖ ప్రత్యేక సహాయకుడిగా ఉన్న ఖుదాబక్ష్ చౌధురి సెలవు పేరిట ఇటీవల దేశం వదిలిపోయారు. హసీనాకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంపై జరిగిన కాల్పుల్లో ఐక్యరాజ్యసమితి లెక్క ప్రకారమే 1,400 మంది మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు. కానీ వాటిపై విచా రణ జరిపి శిక్షించటానికి తాత్కాలిక ప్రభుత్వానికి హక్కూ, అధికారం ఉన్నాయా? బంగ్లా రాజ్యాంగంలో తాత్కాలిక ప్రభుత్వం అనే ఏర్పాటే లేదు.పోనీ హఠాత్తుగా ప్రధాని దేశం విడిచిపోయారు గనుక ఆపద్ధర్మంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారనుకున్నా, ఏడాదిలోగా ఎన్నికలు ఎందుకు జరపలేకపోయారు? అసలు హసీనాపై తీర్పు సందర్భమే కక్షపూరిత మైనది. ఈ నెల 14న తీర్పు ఇవ్వబోతున్నట్టు పక్షం రోజుల క్రితం 'ట్రైబ్యునల్' ప్రకటించింది. తర్వాత దాన్ని 17కు మార్చారు. ఆ తేదీ ఆమె పెళ్లి రోజు కావటం తప్ప మరేమీ కారణం లేదు. ఇలాంటి చౌకబారు ఎత్తుగడలతో సాధించదల్చుకున్నదేమిటో?!తూర్పు పాకిస్తాన్... బంగ్లాదేశ్‌గా ఏర్పడి 54 ఏళ్లవుతోంది. ఆ సందర్భంగా పాక్ పాలకులపై సాగిన పోరాటంలో పాలుపంచుకుని, బంగ్లాదేశ్ ఆవిర్భావ అనంతరం తొలి ప్రధాని ముజిబుర్ రెహ్మాన్‌తో సన్నిహితంగా పనిచేసిన యూనస్ ఇప్పుడు పాక్ అనుకూల శక్తులతో చేతులు కలిపారు. పాక్ నేతలకూ, సైనికాధికారులకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. అచ్చం వారిలానే మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారు.నిజానికి హసీనా, యూనస్ 2007 వరకూ కలిసి పనిచేశారు. ఆ సంవత్సరం అప్పటి అధ్యక్షుడు లాజుద్దీన్ అహ్మద్ ఆత్యయిక స్థితి ప్రకటించినప్పుడు సైన్యం తిరగబడి ఆయన్ను తొలగించింది. ఆ తర్వాత అవినీతిపై పోరాటం చేస్తామన్న సైనిక పాలకులకు యూనస్ మద్దతు పలకటంతో ఇద్దరి మధ్యా చెడింది. అటు తర్వాత ఏర్పడిన హసీనా ప్రభుత్వం యూనస్‌ను ఇబ్బందుల పాలు చేసింది. 172 కేసుల్లో విచారణను ఎదుర్కొనటం, ఒక కేసులో శిక్ష కూడా పడి బెయిల్‌పై ఉండటం వగైరాలు సాగాయి. పదవీ భ్రష్టత్వం ప్రాప్తించింది గనుక హసీనా ప్రభుత్వ అణచివేత చర్యలన్నీ ఆమెకు చుట్టుకున్నాయి. ఆ ఉద్యమం విఫలమైతే ఇవాళ విద్యార్థి నాయకులు, కొందరు రాజకీయ నాయకులు దోషులుగా నిలబడవలసి వచ్చేది. బంగ్లాలో అవామీ లీగ్ ప్రాబల్యం తగ్గి నట్టు లేదు. తీర్పు వెలువడటానికి ముందే అక్కడక్కడ హింస చోటుచేసుకుంది. సోమవారం ఢాకా పూర్తిగా స్తంభించింది. హసీనాపై వచ్చిన ఆరోపణల విషయంలో విచారణ జరగాల్సిందే. కానీ ఆ పని ప్రజలెన్నుకున్న ప్రభుత్వం ద్వారా జరగాలి. దేశంలో ప్రజా స్వామిక వాతావరణం ఏర్పడాలి. ఇవేమీ లేని విచారణలు, శిక్షలు ప్రజల్లో విశ్వసనీయత కలిగించలేవు.

# ఏపీలో మావోయిస్టుల అలజడి

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల సోదాలు నిర్వహిస్తున్నారు.ముందుగా విజయవాడలోని కానూరు వద్ద ఉన్న కొత్త ఆటోనగర్‌లోని ఓ భవనంలో మావోయిస్టులు బస చేస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ పోలీసులు విస్తృతస్థాయిలో తనిఖీలు జరిపారు. స్థానిక పోలీసుల సహకారంతో నలువైపుల నుంచి భవనాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అల్లూరి జిల్లాలోని మారేడుమల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్ది హిడ్మా, అతని భార్య రాజే, నలుగురు అనుచరులు ఎన్‌కౌంటర్ అయిన కొద్ది సేపటికే విజయవాడ శివారులో భద్రతా బలగాల సోదాలు చేపట్టారు. ఘటనాస్థలంలో లభించిన సమాచారం ఆధారంగా ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది.

**రహస్య ప్రాంతాలకు తరలింపు:** సోదాలు జరిపిన బలగాలు సుమారు 28 మందిని వీరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించేందుకు రహస్య ప్రాంతాలకు తరలించారు. ఇంక ప్రత్యేక వాహనంలో పేలుడు పదార్థాలు, తుపాకులు పోలీసులు తరలించారు. మొత్తం భవనాన్ని కొత్త ఆటోనగర్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టుల్లో 21 మంది మహిళలు, మరో ఏడుగురు కీలక హోదాల్లోని వ్యక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. సానుభూతిపరులు, మిలీషియా సభ్యులను విజయవాడతోపాటు ఇతర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించేందుకు తమవెంట తీసుకొచ్చి ఉంటారని అనుమానిస్తున్నారు. నాలుగు చోట్ల డంప్‌లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు అందిన సమాచారంతో వాటి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టుల తలదాచుకున్న భవనం ఎవరిదనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తోన్న ఓ వ్యక్తి గత నెల రోజులుగా విజయవాడలో ఉండడం లేదని విదేశాలకు తన వృత్తిపరమైన పనిమీద వెళ్లినట్లు తెలిసింది. భవనం తాళాలను వాచ్‌మెన్ వద్ద ఉంచి వెళ్లారని సమాచారం. నగర శివారులో ఎవరికీ ఏ విధమైన అనుమానం రాని ప్రదేశంగా మావోయిస్టులు ఈ భవనాన్ని భావించి వాచ్‌మెన్‌తో అద్దె కోసం మాట్లాడి ఉంటారని లేదా బస కోసం బెదిరించి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భవనంలో మావోయిస్టులు ప్రవేశం వెనుక వాచ్‌మెన్ పాత్ర పైనా ఆరా తీస్తున్నారు. నిర్మాణంలోని భవనం మొత్తాన్ని ఖాళీ చేయించారు.“మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు చనిపోయారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్టైన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగా ఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలు విస్తృతం చేశాం.”

**కచ్చితమైన సమాచారంతో సోదాలు:** కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాధరనాయుడు భవనాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఇతర ప్రాంతాల్లోనూ తనిఖీలు చేయిస్తున్నట్లు తెలిసింది. 10 రోజుల క్రితం కూలి పనుల కోసం అంటూ మావోయిస్టులు, సానుభూతిపరులు ఇక్కడి వచ్చినట్లుగా భావిస్తున్నారు. అరెస్టైన వారంతా ఛత్తీస్‌గడ్? ప్రాంతానికి చెందిన వారే ఎక్కువ మంది ఉన్నట్లు తెలిసింది. కొత్త ఆటోనగర్‌లో వివిధ పనుల కోసం వచ్చే వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతోపాటు ఇతర రాష్ట్రాల వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. చత్తీస్‌గడ్ నుంచి వచ్చిన మావోయిస్టుల గురించి ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా వ్యవహరించి ఉంటారని భావిస్తున్నారు. ఇదే అదనుగా మావోయిస్టులు రిక్కీ చేసి ఉండొచ్చనే అనుమానంతో ఆ దిశగా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిసింది.‘‘కచ్చితమైన సమాచారంతో సోదాలు చేశాం. రాష్ట్రంలో ఏకకాలంలో పలుచోట్ల ఇంటెలిజెన్స్, ఆక్టోపస్ బృందాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్?లో 28 మందిని అదుపులోకి తీసుకున్నాం. పట్టుబడిన మావోయిస్టుల్లో ఎక్కుమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారు ఉన్నారు. మావోయిస్టులకు సంబంధించి 5 జిల్లాల్లో ఆపరేషన్ చేపట్టాం. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సెక్రటరీ తిప్పిరి తిరుపతి బృందాన్ని పట్టుకున్నాం. పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన పూర్తి సమాచారం రేపు చెబుతాం.”– **విద్యాసాగర్ నాయుడు, కృష్ణా జిల్లా ఎస్పీ**

## విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి** – ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఓఎల్ అధ్యక్షుడు పీటర్ స్కాట్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్ అని తెలిపారు. వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ పని చేస్తున్నారన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి ఖట్టర్‌ను కోరుతున్నానని చెప్పారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.


**వచ్చే ఏడాది 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు :** మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డు, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు వేస్తున్నామన్నారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నామని స్పష్టం చేశారు.“2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నాం. దేశ ఎకానమీలో 10 శాతం ఎకానమీని తెలంగాణ నుంచి అందించాలని భావిస్తున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధితో పాటు మేం భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మా పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదు, మా పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం.’ఈ



సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు అండ్ సీఈఓ పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఘంటా చక్రపాణి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్లౌడ్‌ఫ్లేర్ నెట్‌వర్క్‌లో సమస్య

**మొదటిపేజీ తరువాయి** – ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ సేవలకు మంగళవారం ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. భారత్‌లోని వేలాది మంది యూజర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంటర్నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేవలు అందించే క్లౌడ్‌ఫ్లేర్ నెట్‌వర్క్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగానే ఎక్స్‌తో పాటు పలు ఇతర వెబ్‌సైట్లు కూడా మొరాయించాయి.భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:20 గంటల సమయంలో ఈ సమస్య మొదలైంది. ప్రముఖ వెబ్‌సైట్ల డౌన్‌టైమ్‌ను పర్యవేక్షించే 'డౌన్ డిటెక్టర్' ప్రకారం, పది వేలకు పైగా యూజర్లు ఎక్స్ పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఫీడ్ లోడ్ కాకపోవడం, వెబ్‌సైట్ ఓపెన్ అవ్వకపోవడం, లాగిన్ సమస్యలు, సర్వర్ కనెక్షన్ వైఫల్యాలు వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు యూజర్లు తెలిపారు.ఈ అంతరాయంపై క్లౌడ్‌ఫ్లేర్ సంస్థ స్పందించింది. తమ నెట్‌వర్క్‌లో సమస్య తలెత్తిన విషయం వాస్తవమేనని, దానిని పరిశీలిస్తున్నామని ప్రాథమికంగా వెల్లడించింది. అయితే, సమస్యకు కారణం ఏంటి, ఎప్పటికి పరిష్కరిస్తామనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఆసక్తికరంగా, ఔటేజ్‌లను ట్రాక్ చేసే డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ కూడా క్లౌడ్‌ఫ్లేర్‌పైనే ఆధారపడటంతో, అది కూడా లోడ్ అవ్వడానికి ఇబ్బంది పడింది.కాగా, ఎక్స్‌లో సాంకేతిక సమస్యలు రావడం ఇది కొత్తేమీ కాదు. ఈ ఏడాది మే నెలలో కూడా ఇలాగే ప్రపంచవ్యాప్తంగా ఎక్స్ సేవలు నిలిచిపోయాయి. ఆ సమయంలో కూడా యూజర్లు లాగిన్ అవ్వలేక, కొత్త పోస్టులు చూడలేక ఇబ్బంది పడ్డారు. అప్పుడు కూడా




వేలాది మంది యూజర్లు ఫిర్యాదు చేసినా, సమస్యకు గల కారణాన్ని కంపెనీ ఇప్పటికీ వెల్లడించలేదు.

## తిరుమలలో 10 రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు

**మొదటిపేజీ తరువాయి** – పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని నిర్ణయించింది. డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులు స్వామివారిని దర్శించుకోవచ్చని ప్రకటించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈసారి సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.పది రోజుల దర్శన కాలంలో మొత్తం 182 గంటల సమయం ఉండగా, అందులో 164 గంటలను సాధారణ భక్తులకే కేటాయించారు. వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమయ్యే మొదటి మూడు రోజులు (డిసెంబర్ 30, 31, జనవరి 1) రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. ఈ మూడు రోజులకు గాను ఈ-డిప్ లాటరీ పద్ధతిలో టికెట్లను కేటాయించనున్నారు.ఇందుకోసం నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. డిసెంబర్ 2న లాటరీ ద్వారా ఎంపికైన భక్తులకు టికెట్లు కేటాయిస్తారు. టీటీడీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌తో పాటు వాట్సాప్ ద్వారా కూడా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.ఇక జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు రోజుకు 15,000 చొప్పున రూ.300 దర్శన టికెట్లను, 1,000 శ్రీవాణి టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. మరోవైపు, తిరుమల, తిరుపతి స్థానిక భక్తుల కోసం



జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5,000 చొప్పున ప్రత్యేక టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ పది రోజుల్లో ఏడు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా రద్దు చేశారు. కేవలం అత్యవసర ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పిస్తామని టీటీడీ వెల్లడించింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

## మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి



**మొదటిపేజీ తరువాయి** – **గెరిల్లా దాడుల వ్యూహకర్త..**

చిన్న వయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీకి ఎంపికైన హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరొందారు. ఆయన స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ హిడ్మా పనిచేశారు.

**మృతులు :** మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్.

## తెలంగాణలో ఏసీబీ అధికారులను చూసి పొలాల్లోకి పరుగెత్తిన ఎస్సై

**ఒక కేసులో రూ. 40 వేలు లంచం తీసుకుంటుండగా ఘటన**

**వెంబడించి పట్టుకుని విచారణ జరుపుతున్న ఏసీబీ అధికారులు**

తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లాలోని టేక్మల్‌లో ఒక ఎస్సై లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడంతో పొలాల్లోకి పారిపోయాడు. ఒక కేసు విషయంలో ఎస్సై రాజేశ్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేశారు. ఏసీబీ అధికారులను చూడగానే ఆందోళనకు గురైన ఎస్సై పక్కనే ఉన్న పొలాల్లోకి పరుగు తీశాడు.ఏసీబీ అధికారులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. అనంతరం, అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు. ఎస్సై రాజేశ్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటంతో గ్రామస్థులు పోలీస్ స్టేషన్ ఎదుట టపాసులు కాల్చి సంబరాలు జరుపుతున్నారు.

## అరెస్ట్ సమయంలో గంటన్నర సేపు తలుపులు తెరవని 'ఐబొమ్మ' రవి

**బెట్టింగ్ యాడ్స్‌తో కోట్లు ఆర్జించిన ఐబొమ్మ నిర్వాహకుడు**

**నాలుగు ఖాతాల్లో రూ.20 కోట్ల లావాదేవీలు గుర్తింపు**

**పైరసీ డబ్బుతో హైదరాబాద్, కరీబియన్‌లో ఇళ్ల కొనుగోలు**

**రెండు నెలలకో దేశం చొప్పున విదేశీ పర్యటనలు**

**అరెస్టుకు ముందు కీలక డేటా ధ్వంసం చేసిన రవి**




సినిమా పైరసీ వెబ్ సైట్లు ఐబొమ్మ, బప్పం టీవీ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ కేసులో పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. వెబ్ సైట్లలో బెట్టింగ్ యాడ్స్ ప్రదర్శించడం ద్వారా రవి కోట్లాది రూపాయలు ఆర్జించి విలాసవంతమైన జీవితం గడిపినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసుల విచారణలో భాగంగా రవికి చెందిన నాలుగు బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.20 కోట్ల లావాదేవీలు జరిగినట్టు తేలింది. ఇప్పటికే మూడు ఖాతాల్లోని రూ.3.5 కోట్ల నగదును అధికారులు స్తంభింపజేశారు. 'వన్‌ఎక్స్‌బెట్', 'వన్‌విన్' వంటి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా అతనికి భారీగా ఆదాయం సమకూరినట్టు తేలింది. కేవలం సినిమా పైరసీ ద్వారానే నెలకు రూ.11 లక్షల వరకు సంపాదించినట్టు గుర్తించారు.ఈ అక్రమ సంపాదనతో రవి హైదరాబాద్‌తో పాటు కరీబియన్ దీవుల్లోనూ ఇళ్లు కొనుగోలు చేశాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, ప్రతి రెండు నెలలకు ఒక కొత్త దేశానికి పర్యటనకు వెళ్లేవాడని దర్యాప్తులో తేలింది. తనకు యూరోపియన్ దేశాలంటే ఇష్టమని రవి పోలీసులకు చెప్పాడు.అరెస్టు చేయడానికి పోలీసులు వెళ్లినప్పుడు రవి గంటన్నర పాటు తలుపులు తీయలేదు. ఈ సమయంలో తన మొబైల్, టెలిగ్రామ్ డేటాను డిలీట్ చేసి, ల్యాప్‌టాప్‌ను బాత్రూమ్ రూఫ్‌లో, ఫోన్‌ను అల్మారాలో దాచిపెట్టి సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించాడు. తనకు బంధువులు, స్నేహితులతో ఎలాంటి సంబంధాలు లేవని రవి పోలీసుల వద్ద పేర్కొన్నాడు.

## సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారికి శుభవార్త

**మొదటిపేజీ తరువాయి** – పొందిన పట్టా స్థలములో ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ' పథకం ద్వారా రూ.2,50,000/- ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. అర్హులైన వారు తమ వివరాలను గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయములలో మీ వివరాలు నమోదు చేసుకోవలసిందిగా నా మనవి.ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను నెరవేర్చాలనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి మన వంతుగా నవంబర్ 30 వ తేదీ లోపు మీ వివరాలు నమోదు చేసుకోవాలని కోరుతున్నాను” అంటూ రఘురామకృష్ణరాజు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

**మొదటిపేజీ తరువాయి** – ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. “ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం” అని విజయ్ కుమార్ అన్నారు.

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి** – వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు.జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి

**మొదటిపేజీ తరువాయి** – మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు.అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

# కెబినెట్లో డిసెంబర్లో పంచాయతీ ఎన్నికలు జరుపుటకు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలి

## బిసి నాయకులు డిమాండ్



**వేములవాడ, నవంబర్ 18 (తెలంగాణ సేన) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్న నిర్ణయం మోసపూరితము ఒకవేళ మాట తప్పి ఎన్నికలు జరిపితే,ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు చేపట్టనున్న ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన తప్పదు రాజ్యాంగ బద్ధంగా,చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తదుపరే స్థానిక ఎన్నికలు జరపాలని డిమాండు పార్టీ పరంగా అంటే ఉద్యమం తప్పదు.నాటి ప్రధాని పీవీ.నరసింహారావు హయాంలో జయలలిత డిల్లీలో మఖాం వేసి రాజ్యాంగ బద్ధంగా షెడ్యూల్ 9 లో చేర్పించి,9 ఏండ్ల తదుపరి ఎన్నికలు జరిపారు డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్లో బీసీ బిల్లుల ఆమోధంకై రాష్ట్ర ఎంపీలు ఒత్తిడి తేవాలి లేదా రాజీనామాలకు సిద్ధపడాలి రిజర్వేషన్ల అమల్లో సిఎం మాట తప్పద్దు మడిమే తింపద్దు బీసీలం మేమెంతో మాకంత వాటా-కోటా ఇవ్వాల్సిందే పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్లో పంచాయతీ ఎన్నికలను పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుటకు నిన్నటి రోజున జరిగిన కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సాధికారిత సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ,ఈ రోజు ఉదయం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ ముఖ్యనేతల అత్యవసర సమావేశం జరిగింది.సమావేశంలో పొలాస నరేందర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,బీసీలకు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక ఎన్నికలు జరిపిస్తామని,కేంద్రం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని పదే,పదే పలు ప్రసంగాల్లో ఘంటా పతంగా స్పష్టం చేసిన సిఎం రేవంత్ రెడ్డి మాట తప్పి,పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం బీసీలను మోసం చేసినట్లు అగునని నరేందర్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించగానే మాటతప్పి పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామనడం ఎంతవరకు సమంజసమని,పార్టీ పరంగా ఎన్నికలు జరపాలన్న ఆలోచన విరమించుకోవాలని,లేదంటే ఎన్నికల్లో బొక్కబోర్ల పడడం ఖాయమని,డిసెంబర్ 1నుండి 9 వరకు ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన తప్పదని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలు జరిగేంత వరకు తమిళనాడు తరహాలో ఎన్నికలు జరపవద్దని,కేంద్రం పై ఒత్తిడి పెంచి,పార్లమెంటును స్తంభింప జేసి,ఢిల్లీని దిగ్బంధించి రాజ్యాంగ బద్ధంగా,చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించి,షెడ్యూల్ 9 లో చేర్పించి ఎన్నికలు జరిపి ఇచ్చిన మాట నిలుపుకొని బీసీలకు న్యాయం చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని నరేందర్ కోరారు. సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్,బుర్ర దశగౌడ్,ఉయ్యాల భూమయ్య,చేను హేలపతి,లింగంపల్లి దేవయ్య,ఓన్నారపు దేవయ్య,ముద్రకోల గణేష్,కోరుధాల తిరుపతి,కర్రోజు ప్రభాకర్,కుంభం రవీందర్,మ్యాన రాజేష్,ముద్రాకోల నర్సయ్య,ముదాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్ని వసతులు కల్పించాలి...

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### భీమేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18 (తెలంగాణ సేన) :** వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు. క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మహోత్సవాల్లో సాంస్కృతిక ఉత్సవాలు







**వేములవాడ, నవంబర్ 18 (తెలంగాణ సేన) :** కార్తీక మహోత్సవాల సందర్భంగా వేములవాడలో గల భీమేశ్వర సదన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వం మరియు పరంపర సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రనాట్యం, పేరని శివతాండవ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక వేడుకల్లో ఆచార్య గురు కళా కృష్ణ గారి నాయకత్వంలో వారి శిష్య-ప్రశిష్యులు పుష్పాంజలి, దేవి స్తోత్రం, పంచలింగ స్తోత్రం, మేలప్రాప్తి, శివపంచలింగ శబ్దాలు తదితర నృత్యావిష్కరణలు అందించారు. కార్యక్రమానికి ముందస్తుగా జ్యోతి ప్రజ్వలన డి ఈ లు రఘునందన్ ,మైపాల్ రెడ్డి, జి శ్రావణ్ కుమార్ ,జయకుమారి, బ్రహ్మన్న గారు శ్రీనివాస్, జి అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక ఉత్సవాలకు శంభరం పలికారు.

# సంస్కార్ స్కూల్ బోధన విధానాలు ప్రశంసనీయమైనవి

### మాజీ జెడ్పీ చైర్మన్ విట్టల్ రావు





**భైంసా, నవంబర్ 18:తెలంగాణ సేన న్యూస్.** ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు భైంసా వచ్చిన నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీ దాదన్న గారి విట్టల్ రావు ప్రత్యేక సమయం కేటాయించి సంస్కార్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై, వారి చదువు విధానాలు, నేర్పు పద్ధతుల గురించి తెలుసుకుని వారి తీరుతెన్నులను ప్రశంసించారు. స్కూల్‌లో అమలవుతున్న బోధనా విధానాలు, ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల క్రమశిక్షణ ఆయనను ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ ప్రకాశ్ పటేల్‌ను కలుసుకుని, వారి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పాఠశాల అభివృద్ధి కోసం అందరూ చేస్తున్న కృషిని అభినందించారు. సంస్కార్ స్కూల్ ను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇక్కడి విద్యా ప్రమాణాలు ఆదర్శవంతంగా ఉన్నాయని విశేషంగా ప్రశంసించినట్లు పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**వేములవాడ, నవంబర్ 18 (తెలంగాణ సేన) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు 05 లక్షల 28 వేల విలువ గలముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు.

# పోలీస్ స్టేషన్ గోడ దూకి పారిపోయిన ఇన్స్పెక్టర్ రాజేష్..

### :-రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

### - టెక్మాల్‌లో సంచలనం.




**తెలంగాణ సేన న్యూస్** :మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్‌లో భారీ కలకలం రేగింది. సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రూ.30 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో, ఏసీబీ అధికారులు అక్కడికక్కడే దాడులు చేసి అతనిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దాడి సమయంలో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. అకస్మాత్తుగా ఏసీబీ అధికారులు వచ్చిన విషయంలో షాక్‌కు గురైన ఎస్ఐ రాజేష్, అక్కడి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. పోలీస్ స్టేషన్‌లో నుండి బయటకు పరుగెత్తిన అతనిని ఏసీబీ బృందం వెంటాడింది. కొంతదూరం వరకు చేజ్ చేసిన అధికారులు చివరకు గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఈ సంఘటన గ్రామంలో పెద్ద చర్చనీయాంశమైంది. అవినీతి చేస్తూ పట్టుబడిన ఎస్ఐ రాజేష్‌ను ఏసీబీ అదుపులోకి తీసుకున్నట్టే తెలిసిన గ్రామ ప్రజలు, ఆనందం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చి సంబురాలు చేశారు.గ్రామ ప్రజల ఈ స్పందన స్థానికంగా పెద్దగా హైలైట్ అవుతోంది. అవినీతి అధికారుల పట్ల ప్రజల్లో పెరుగుతున్న ప్రతికూల భావన మరోసారి బయటపడిన ఘటనగా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి..

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18 (తెలంగాణ సేన) :రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో ఆకస్మిక తనిఖీ. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ ఏ పరీక్షలు చేశారు వైద్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### వేములవాడ ఏరియా ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షలు విలువైన పరికరాలు అందజేత, ప్రారంభం







**వేములవాడ, నవంబర్ 18 (తెలంగాణ సేన) :** వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతిర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్టీ హెడ్ లైట్, సిరంజీ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.


# బాసరలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**తెలంగాణ సేన నవంబర్ 18 ( బాసర ప్రతినిధి )** నిర్మల్ జిల్లా :-బాసరలోని శ్రీ శృంగేరి శంకర పీఠంలో కార్తీక మాసం మంగళవారం శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కనులపండువగా జరిగింది. స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనడంతోపాటు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శృంగేరి పీఠం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# పర్యావరణ విద్య'ను ఆచరణలో పెట్టిన ఆర్జీయుకేటి విద్యార్థులు.





**తెలంగాణ సేన నవంబర్ 18 ( బాసర ప్రతినిధి )** నిర్మల్ జిల్లా:- బాసర పర్యావరణ విద్యలో నేర్చుకున్న విషయాలను ఆచరణలో అమలు చేయడానికి పూనుకున్నారు ఆర్జీయూకేటీ విద్యార్థులు. కార్యాచరణ ఆధారిత కేటాయింపులో భాగంగా 'ప్లాస్టిక్ క్లీన్ డ్రైవ్లో ' పి. యు. సి. 1వ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో అక్కడక్కడ పడి ఉన్న ప్లాస్టిక్ కాగితాలను, ఇతరత్రా వస్తువులను ఏరి తీసేసారు. ప్లాస్టిక్ వల్ల భూతల్లికి జరిగి హానిగురించి, ప్లాస్టిక్ ని కాల్చడం వల్ల ఏర్పడే కాలుష్యం గురించి, అనర్థాల గురించి విద్యార్థులు ఇతర విద్యార్థులకు విడమర్చి చెప్పారు. విద్యార్థులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తాము పర్యావరణ విద్యలో నేర్చుకున్న అంశాలు ఎన్నో నిజజీవితంలో పాటిస్తే తద్వారా పరిసరాలన్నింటికీ, ఇతర జీవజాలాలకు మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పియుసి టీచింగ్ ఫ్యాకల్టీ గజ్జల శ్రీనివాస్, డాక్టర్ కె. మధుసూదన్, శ్రీమతి జ్యోతి, శ్రీమతి సువిధా పాల్గొన్నారు. విద్యార్థులు సాధ్యమైనంతవరకు, తమ రోజువారీ చర్యలలో భాగంగా పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని విద్యార్థులను విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యత అని ఈ విషయంలో ప్రతి పౌరుడిని జాగ్రత్త చేయాలని, భవిష్యత్తులో భూమిని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని అప్పుడే భవిష్యత్ తరాలు ఈ భూమిపైన జీవించగలరని వారు సూచించారు.

# టేబుల్ టెన్నిస్ జాతీయ పోటీలకు ఎంపికైన భవిక



**సికింద్రాబాద్, నవంబర్ 18 :** జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు నగరానికి చెందిన సి. భావిక ఎంపికయింది. గుజరాతి సేవ మండల్ టేబుల్ టెన్నిస్ అకాడమీ కోచ్ ఎం. వేణుగోపాల్ మాట్లాడుతూ తమ అకాడమీలో ఆరు ఏళ్లుగా శిక్షణ పొందుతున్న సి.భవిక, గత నెలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీల్లో రెండవ స్థానంలో విజేతగా నిలిచిందని తెలిపారు. అంతకుముందు జరిగిన జిల్లా స్థాయి పోటీలో హైదరాబాద్ జిల్లా నుండి అండర్ 19 విభాగంలో మొదటి స్థానం సాధించిందని అన్నారు. నవంబర్ 20 నుండి 25 వరకు జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ నుండి అయిదుగురు యువ క్రీడాకారులు ఎంపికయ్యారని, అందులో తమ అకాడమీ నుండి ఎంపికైన భవిక, చిరంతన్ లకు ఆయన అభినందనలు తెలిపారు. వారు ఆటలో తమ ప్రతిభ కనబరచి, విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# శివాజీ మహారాజ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి





**తెలంగాణ సేన నవంబర్ 18 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-బాసర చత్రపతి శివాజీ మహారాజ్ పై అనుచత వ్యాఖ్యలు చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శివాజీ చౌక్ వద్ద ఉన్న శివాజీ విగ్రహం ముందు యువకులు, హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బైఠాయించి తమ నిరసనను తెలిపారు.శివాజీ మహారాజ్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. దీంతో నిజామాబాద్ భైంసా రహదారి పై యువకులు బయటయించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు సమాచారం తెలుసుకుని నిరసన చేపడుతున్న హిందూ సంఘాల కార్యకర్తల వద్దకు సీఐ మల్లేష్ ఎస్ఐ శ్రీనివాస్ అక్కడికి చేరుకున్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడిని పట్టుకోవాలని పోలీసులతో యువకులు డిమాండ్ చేశారు.

# తల్లి తండ్రి లేని నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు బోడ రమేష్ నాయక్





**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పదో వార్డు మాకుల తండాలో బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవత్వం చాటుకుని తనకు సుపరిచితులైన మృతుని కుటుంబానికి అండగా నిలిచారు, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పదో వార్డు మాకుల తండాకు చెందిన గుగులోత్ శ్రీను తండ్రి లచ్చు వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆయన మృతి పై బోడ రమేష్ నాయక్ తీవ్ర సంతాపం తెలిపారు, గుగులోతు శ్రీను చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు, ఈ సందర్భంగా వారికి 50 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులను వారికి అందజేశారు, బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని వారికి భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమం లో మాకుల తండా పెద్దలు,యూత్ నాయకులు ఇస్లావత్ బాలా నాయక్, గుగులోత్ బిక్కు,గుగులోత్ నరేష్, గుగులోతు చందు, ఇస్లావత్ రమేష్, బానోత్ భద్రు,బోడ కిషన్,బానోతు సుమన్ భూక్యా హతిరం,గుగులోత్ బాలు,బోడ సురేష్,బాధవత్ వాచ్యా,గుగులోతు శ్రీనివాస్,బాధవత్ రమేష్, తండా వాసులు తదితరులు ఉన్నారు,

# కాచారం వాసవి మాత ఆలయంలో కార్తీక మాసం పూజలు



**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం మాస శివరాత్రి ప్రత్యేక పూజలు మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో కార్తీక మాసం పూజలు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుప్తా చెల్లేటి కార్పొరేషన్ చెల్లేటి నాగభూషణం గుప్తా నాగమల్ల సిద్దేశ్వర గుప్త వీరు ఈరోజు అన్నదాత కీర్తిశేషులు చల్లేటి బాలమని వెంకటేశం గుప్త కార్పొరేషన్ సిద్దిపేట సొల్లేటి అరుణ చల్లేటి విజయలక్ష్మి నాగభూషణం చల్లేటి రమాదేవి వారి సౌజన్యంతో వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈరోజు కుక్కుటకు చంద్రశేఖర్ ఐవిఎఫ్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా కాచారం కైలాసపురం రేణుకా మాత దేవాలయంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో కుక్కుటపు చంద్రశేఖర్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సంపేట నల్లబెల్లి గ్రామ రాజరాజేరాజేశ్వరి ఆలయ చైర్మన్ తాటిపల్లి రవీందర్ గారు శ్రీనివాస్ గుప్తా తోడుపునూరి రమేష్ గుప్తా యాదాద్రి భజన మండలి చైర్మన్ మారగోని శ్రీరామ్ మూర్తి కైలాసపురం అన్నపూర్ణ అన్న సత్రం అధ్యక్షులు చల్లేటి నాగభూషణం గుప్త భువనగిరి స్థానిక నాయకుడు సాల్వేరు ఉపేందర్ కొలిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు నిబంధనలు ఎత్తివేయాలి..?

అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి..!

రబీ సీజన్, సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేయాలి..!

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి** :-కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని,అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి అని,రబీ సీజన్ సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు, సిపిఎం మండల కమిటీ సమావేశం బాణాల రాజన్న అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిబంధనలు పత్తి రైతులను తీవ్ర ఇక్కట్లు కు గురిచేస్తున్నాయాని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తో పాటు, తేమశాతం 8 నుంచి 12 శాతం ఉండాలనే నిబంధన,ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు,అధిక వర్షాలు మూలంగా పత్తి దిగుబడులు చాలా నామా మాత్రం గా ఉంటే అరకోరగా వచ్చిన పత్తి కూడా సిసిఐ కొనుగోలు చేయకుండా ఆంక్షలు విధించింది అని అన్నారు, నాణ్యత ప్రమాణాలు సడలించి పత్తి పంట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 8110 కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపిలేని అధిక వర్షాలు మూలంగా అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి ఎకరాకు పదివేల రూపాయలు పరిహారం ఇవ్వాలని, వ్యవసాయ అధికారులు సర్వే చేయాలని పంటల వాస్తవ పరిస్థితులను గమనించి రైతులకు పరిహారం అందించలని డిమాండ్ చేశారు, ఖరీఫ్ సీజన్లో పండిన పెసలు మార్కెట్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో మద్దతు ధరలో సగం కూడా రైతులు పొందలేకపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్లో కొనుగోలు చేసిన సన్న ధాన్యం బోనస్ పెండింగ్ 63 కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి బాధ్యత గా రైతులకు పరిహారం అందించాలి అని కోరారు, కౌలు రైతులు సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు,తెలంగాణ రాష్ట్రం లో పంటల భీమా పథకం అమలు చేయకపోవడం వల్ల రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా పథకం అమలు చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్, నాయకులు,కొండ ఉప్పలయ్య,బోడపట్ల రాజశేఖర్,కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్” పేరుతో మోసాలు-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– నిర్మల్ జిల్లా ఎస్పీ హెచ్చరిక

భారతీయ చట్టంలో ‘డిజిటల్ అరెస్ట్’కు చోటు లేదు


సైబర్ మోసాలపై కఠిన చర్యలు

– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ :నవంబర్ 18:తెలంగాణ సేన న్యూ స్.**: సైబర్ మోసగాళ్ల సరికొత్త వ్యూహం అయిన “డిజిటల్ అరెస్ట్” పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ గట్టిగా హెచ్చరించారు. మన భారతీయ చట్టాలలో డిజిటల్ అరెస్ట్ అనే ప్రక్రియకు ఎటువంటి చట్టబద్ధత లేదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో, చాలా మంది సైబర్ మోసగాళ్లు పోలీసు లేదా ఇతర ఉన్నతాధికారుల పేర్లు చెప్పి, ప్రజలను భయపెట్టి, డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేస్తూ, చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ లేదని, వీడియో కాల్స్, వాట్సాప్ సందేశాలు లేదా ఫోన్ ద్వారా ఎవరైనా “మీరు కేసులో ఉన్నారు” లేదా “మీరు అరెస్టులో ఉన్నారు” అని బెదిరిస్తే ప్రజలు అస్సలు నమ్మవద్దని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (%ూ%), యూపీఐ (%ఖూ×%) పిన్ నంబర్లు లేదా ఆధార్ వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని ఆమె సూచించారు. ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే కాల్‌ను కట్ చేయాలని, ఇటువంటి మోసాల నుండి రక్షణ కోసం, లేదా మోసపోయినట్టు గుర్తించిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని లేదా నేరుగా www. cybercrime. gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# జీరో ఉన్న పీహెచ్ సీలు అబాస్ అటెండెన్స్ మొదలు పెట్టాలి



**తెలంగాణసేన : :** అబాస్ అటెండెన్స్ జీరో ఉన్న పీహెచ్ సీలు ఇప్పటికైనా అబాస్ అటెండెన్స్ మొదలు పెట్టాలని డిఎంహెచ్ఓ డా.రాజశ్రీ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ లోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా ఉపవైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులకు, సూపర్వైజర్ అధికారులు, వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆరోగ్యంలో ఫార్మసీ అధికారులు అంతా ఏ రోజుది ఆ రోజు ఎంట్రీ చేయాలని అన్నారు. ప్రతి పీ ఎస్ సి లో అవుట్ పేషెంట్లుగా వచ్చిన రోగుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మదర్ అండ్ చైల్డ్ ఆరోగ్యంలో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు 120 శాతం ఉండాలని అందులో మొదటి రెండవ గర్భిణీ స్త్రీల పరీక్షలను స్థానిక పి హెచ్ సీ వైద్యాధికారి చేయాలని తెలిపారు. మూడోసారి నాలుగోసారి గర్భిణీ స్త్రీల చెకప్?లను తప్పకుండా స్త్రీ వైద్య నిపుణుల చేత పరీక్షించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీల నమోదులో అలసత్వం వహించే ఏఎన్ఎం లను ఆశా కార్యకర్తలపై నెలవారి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.

ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాల్లో ప్రతి ఆశ కార్యకర్త అర్హులైన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడే మహిళలను సమయానికి ఆరోగ్య మహిళ కేంద్రాలకు తరలించాలని తద్వారా వారికి అవసరమైన ప్రత్యేక ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను పకడ్బందీగా నిర్వహిస్తూ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇమ్యూ నైజేషన్ సెషన్ చేసే ఒక రోజు ముందే టీకాల అర్హుల జాబితాను పీహెచ్సీలో ఫార్మసీ అధికారికి, మెడికల్ ఆఫీసర్ కు అందజేయాలన్నారు. పిహెచ్ సీ వైద్యాధికారులు పర్యవేక్షక అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వారి వారి లక్ష్యల కను గునంగా పని చేయాలని ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. జఇంకా ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్వేత, డి ఎం ఓ డాక్టర్ వెంకటేష్, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పి సి పి ఎన్ డి టి పి ఓ డాక్టర్ సుప్రియ, డిపిఓ విశాల రాణి, డిడిఎం నారాయణ, డి హెచ్ ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన- ప్రతిజ్ఞ



**తెలంగాణసేన : :** గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం స్థానిక 3వ టౌన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల మాదకద్రవ్యాల కమిటీ సమన్వయకర్త రమేష్ గౌడ్ సమన్వయం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని, అందుకోసం క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులు, కళాశాల ఎన్సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డా. రామస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులతో మాదక ద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. రాజేష్, అకడెమిక్ కోఆర్డినేటర్ నహీదా బేగం, పీఆర్ఓ డా. దండు స్వామి, రమేష్ గౌడ్, షేక్ చాంద్, లైబ్రేరియన్ పూర్ణచందర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సుధాకర్, నాగజ్యోతి, తబస్సుం, అనసూయ, రాహుల్, పందరి, ప్రతిభ, సుభాషిణి దేవి, అర్చన,శమంత, సురేఖ, మౌనిక, గంగాధర్, రాజశేఖర్, రాజేశ్వర్, నరేందర్, గోపి, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అంటేనే నిరుపేదల ఇల్లు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన. :** నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో సట్ల ఐలమ్మ అనే లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా,నల్లబెల్లి మండల కేంద్రంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు...లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఎమ్మెల్యేకి మీరు మా పేద ప్రజలకు మీరు దొరకడం మా అదృష్టం అని ఆనందాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజకవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు.

న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి.

అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ :నవంబర్ 18:తెలంగాణ సేన న్యూస్ :** మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు. నిర్మల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి - మంత్రి వివేక్ వెంకటస్వామి



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మైనార్టీస్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ శిబిరం సెట్విన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నిరుపేదలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఉపయోగపడతాయని ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచన చేసిన మజీద్ కమిటీ నేతలు సయ్యద్ మతిన్ సాజిద్ బేగ్ సర్దార్ ఖాన్ వహీద్ తదితర మైనార్టీ నాయకులను అభినందించి నిరుపేద మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల బస్సు జాత ను జయప్రదం చేయండి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 18 :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రచార బస్సు జాతాకు ఘన స్వాగతం పలికి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు డోర్నకల్ మున్సిపల్ కేంద్రం అశోక్ భవన్ లో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత,స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యం వహించి, స్వాతంత్ర అనంతరం అనేక సంస్థానాలను భారత్ లో విలీనం చేయడానికి సమరశీల ఉద్యమాలు కొనసాగించి, పాలకవర్గాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ, అణగరిన వర్గాలకు ఎన్నో హక్కులు సాధించి పెట్టిన శ్రమజీవుల పార్టీగా వందేళ్ళ ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం లో లక్షలాది మదితో జరుపుకుంటున్న సందర్భంగా జోడేఘాట్ లో ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఈ నెల 21న డోర్నకల్ పట్టణానికి చేరుకుంటున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్ రావు, మండల కార్యదర్శి తురక రమేష్, టౌన్ కార్యదర్శి జన్నే స్వామి, కే ప్రబేష్, బి మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది - కొమ్ము విజయ్ కుమార్

–గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులుగా మిందె నరేష్ నియామకం

–గజ్వేల్ లోని పార్టీ కార్యాలయంలో నరేష్ కు నియామక పత్రం అందజేత



**తెలంగాణ సేన :** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని, కొద్దిగ ఓపికతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మిందె నరేష్ కి నియామక పత్రం అందజేశారు. ఇట్టి నియామక పత్రాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ల చేతులమీదుగా అందుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సంతోషంగా స్వీకరికరిస్తున్నానని, ఇట్టి నియామకానికి సహకరించిన రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షులు నాగరి గారి ప్రీతం, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు మైనం పల్లి హనుమంత్ రావు లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ క్యాసారం బాబా, వేణుగోపాల్, పంజాల రాజు, మిందె రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ హెూటళ్లలో ఐటీ సోదాలు

**హైదరాబాద్‌లో ఆదాయపుపన్నుశాఖ అధికారుల సోదాలు**

**ఏకకాలంలో 15 చోట్ల సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు**

**పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ హెూటళ్లలో ఐటీ అధికారుల సోదాలు**

హైదరాబాద్‌లో ఆదాయపన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఏకకాలంలో 15 చోట్ల ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ప్రముఖ హెూటళ్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. ఏటా వందల కోట్ల వ్యాపారం చేస్తున్న పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ హెూటళ్లలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోనూ ఈ రెండు హెూటళ్లు నడుస్తున్నాయి. దుబాయ్‌లోనూ పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ హెూటళ్లు బ్రాంచ్‌లు నిర్వహిస్తున్నాయి.

**హైదరాబాద్‌లో ఐటీ సోదాలు :** శాలిబండలోని పిస్తా హౌస్ ప్రధాన బ్రాంచ్‌లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రాజేంద్రనగర్ గోల్డెన్ హైట్స్ కాలనీలో నివాసం ఉంటున్న పిస్తా హౌస్ యజమాని మాజిద్ ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. భారీ స్థాయిలో పన్ను ఎగవేత ఆరోపణలతో ఐటీ అధికారులు ఈ సోదాలు చేపట్టారు. కోట్ల రూపాయల విలువైన అమ్మకాల వివరాలు గోప్యంగా ఉంచినట్లు అనుమానిస్తున్నారు. అందుకే ఈ 3 గ్రూపులకు చెందిన కార్యాలయాలు, వారికి సంబంధించిన నివాసాలు, ఇతర సంబంధిత ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు చేశారు. ఈ మూడు బ్రాండ్లకు చెందిన పలు యూనిట్లు, శాఖలు, అకౌంటింగ్ సెక్షన్లు, గిడ్డంగులు, నిర్వాహకులకు చెందిన ఇళ్లు వంటి చోట్ల ఒకేసారి సోదాలు చేపట్టారు. మెహిఫిల రెస్టారెంటకి నగరంలో 15 బ్రాంచీలు ఉండగా అదనంగా యూఏఈలో కూడా శాఖలు ఉన్నాయి. పిస్తా హౌస్‌కి విదేశాల్లో కలిపి మొత్తం 44 స్టోర్‌లు ఉన్నాయి. గచ్చిబౌలి, ఓల్డ్ సిటీ తదితర ప్రాంతాల్లో అనేక చోట్ల షాగౌజకు స్టోర్‌లు ఉన్నాయి.

# పాఠ్యపుస్తకాల్లోని మొదటి పేజీలో 'జయజయహే తెలంగాణ'

**పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం**

**డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీకి కేబినెట్ ఆమోదం**

**సోమవారం జరిగిన కేబినెట్ సమావేశం**

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం సిద్ధం చేసిన బిల్లును ఆమోదించిన కేబినెట్ తదుపరి అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతాన్ని పాఠ్యపుస్తకాల్లో మొదటి పేజీలో ప్రచురించాలని తీర్మానించింది. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్-2 మెయిన్ కెనాల్‌కు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 నిర్వహణకు కేబినెట్ నిర్ణయించింది.

**అందెశ్రీ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం :** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ 29 అంశాలపై సుమారు ఆరు గంటలపాటు చర్చించింది. ఇటీవల కన్నుమూసిన ప్రజా కవి అందెశ్రీ కుమారుడు దత్త సాయికి డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అందెశ్రీ రచించిన జయ జయ హే తెలంగాణ గీతాన్ని పాఠశాల పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని నిర్ణయించింది.

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 :** ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 మెయిన్ కెనాల్‌కు మాజీ మంత్రి, దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. "ఇండస్ట్రీల భూములు ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్నాయో వాటిని మినీ యూజ్ జోన్లుగా నిర్ణయించాం. ఆ ప్రాంతంలోని ముందున్న రోడ్డు వెడల్పును అనుసరించి వారు రాష్ట్ర ప్రభుత్వానికి కొంత ఫీజు చెల్లించాలనే విషయంపై కేబినెట్ ఆమోదించింది. పేదవారికి సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధితో పాటు ఫోర్త్ సిటీ ప్రాంతంలో గ్లోబల్ సమ్మిట్ డిశంబరు 8, 9న ఏర్పాటు చేయాలని దానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేబినెట్ ఆమోదించింది."

**గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత :** గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రూపొందించిన తెలంగాణ ప్లాట్ ఫారమ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ యాక్ట్-2025 బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో మొబిలిటీ, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ కామర్స్, లాజిస్టిక్స్ ఇతర రంగాల్లో గిగ్ వర్కర్లు, ఇళ్లలో పని వాళ్లు సుమారు 4 లక్షల మంది ఉన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, ఫిర్యాదుల పరిష్కారం, గుర్తింపు తదితర అంశాల కోసం బిల్లును సిద్ధం చేసింది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై సీఎం, మంత్రులు చర్చించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయంపై సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రులు అభినందించారు. "గిగ్ వర్కర్లకోసం ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేస్తున్నాం. దానిలో గిగ్ వర్కర్ల యూనియన్, అగ్రిగేటర్లు, ప్రభుత్వానికి సంబంధించిన వారు ఉంటారు. దీనిలో గిగ్ వర్కర్లు రిజిస్టర్ చేసుకునే అవకాశం ఈ చట్టంలో ఉంది. అగ్రిగేటర్లు ఈ బోర్డులో సభ్యులుగా ఉండి వీరి సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కరించే వెసులు బాటును కల్పిస్తున్నాం. మెడికల్, యాక్సిడెంట్స్, సెస్ ప్రకారంగా ఏవిధమైన సౌకర్యాలు కల్పించగలమో గిగ్ వర్కర్లకు న్యాయం జరిగేలాగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది."

# పాత రిజర్వేషన్ల విధానంలోనే స్థానిక ఎన్నికలు

**డిసెంబరులోనే ఎన్నిక పూర్తి!**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చ**

**సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం**

**కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం**

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పాత రిజర్వేషన్ల విధానంలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరపాలని కేబినెట్ తీర్మానించింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు మాత్రం బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై వివాదం తేలిన తర్వాతే నిర్వహించాలని నిర్ణయించింది. కోర్టుల్లో పంచాయతీ ఎన్నికలపై మాత్రమే వివాదం ఉన్నందున వాటిని ముందుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు స్పష్టంగా ఆదేశించినందున ముందుగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబరు నెలలోనే పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసేలా కసరత్తు చేయాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది. రిజర్వేషన్లపై కేసులు కోర్టుల్లో తేలేందుకు సమయం పట్టనున్నందున ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు, సుప్రీం కోర్టు సూచనల ప్రకారం 50శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు.

**మరోసారి డెడికేటెడ్ కమిషన్ :** బీసీలకు 42 శాతం ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డెడికేటెడ్ కమిషన్ ఇంతకముందు సూచించింది. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే 50 శాతం మించకుండా రిజర్వేషన్ల జాబితాను మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని కేబినెట్ తీర్మానం చేసింది. వారంలో ఈ ప్రక్రియ పూర్తి చేసి కేబినెట్ ఆమోదం పొందాలని సూచించింది. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ తరఫున 42శాతం సీట్లు ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించినా న్యాయ చిక్కుల వల్ల కుదరకపోవడంతో పాత కోటాతోనే ముందుకు వెళ్తున్నామని మంత్రులు తెలిపారు.

**ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహణ :** ప్రజాపాలన వారోత్సవాల తరువాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. డిసెంబర్ 8,9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పెట్టాలని కేబినెట్ నిర్ణయిందని, డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని వివరించారు. "బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించాం. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాం. గ్రామ పంచాయితీ ఎన్నికలు పెట్టాలని కేబినెట్




నిర్ణయించింది. పంచాయతీలకు ఇచ్చే నిధులు మార్చిలోగా ఉపయోగించుకోవాలి."

**సౌదీ అరేబియాలోనే అంత్యక్రియలు :** సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం సౌదీ అరేబియాలోనే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబానికి ఇద్దరు చొప్పున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# 'మీ జీతం లక్షల్లోనే కదా? - ఖాతాలోకి కోట్లు ఎలా వచ్చాయి'

**వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్నకు సిట్ ప్రశ్నలు**

**చిన్న అప్పన్నపై సిట్ ప్రశ్నల వర్షం నాలుగు గంటల పాటు సాగిన విచారణ**

ఐదేళ్ల మొత్తంలో జీతం లక్షల్లో ఉంటే మీ ఖాతాల్లోకి కోట్లు ఎలా జమయ్యాయంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నఅప్పన్నను సిట్ అధికారులు ప్రశ్నించారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో చిన్న అప్పన్నను కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. విజయగరానికి చెందిన మీకు వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది తిరుమల వ్యవహారాలతో మీకేం పని అంటూ ప్రశ్నలు సంధించారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసులో విచారణను సిట్ అధికారులు వేగవంతం చేశారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నఅప్పన్నను కస్టడీకి తీసుకుని విచారించారు. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్న చిన్న అప్పన్నని తిరుపతి భూదేవి కాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయానికి తీసుకువచ్చి మధ్యాహ్న భోజనం తర్వాత 4 గంటలపాటు ప్రశ్నించారు. 'దిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక లైజన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన ఐదేళ్లలో మీ జీతం, ఇతర భత్యాలు కలుపుకుంటే రూ. 65 లక్షలకు మించదు అలాంటప్పుడు మీ బ్యాంకు ఖాతాల్లో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించారు. వీటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనం వహించినట్లు తెలిసింది. విజయనగరం జిల్లాకు చెందిన మీకు వైవీ సుబ్బారెడ్డితో పరిచయం ఎలా ఏర్పడిందని అడిగారు. ఓ అధికారి ద్వారా వైవీ సుబ్బారెడ్డి పరిచయం: 2014-19 వరకు వైవీకి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసి తర్వాత ఏపీ భవన్‌లో ప్రత్యేక లైజన్ అధికారిగా నియమితులు కావడానికి ఎవరు సహకరించారు దిల్లీలో ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించారు' అని అధికారులు ప్రశ్నించగా ఓ అధికారి ద్వారా వైవీ సుబ్బారెడ్డి పరిచయం అయ్యారని, నిబద్ధతతో పని చేయడంతో ఆ స్థాయికి ఎదిగానని, ఏపీ భవన్‌కు వచ్చే ముఖ్యుల పర్యటనలను సమన్వయం చేసుకునే బాధ్యతలు అక్కడ నిర్వర్తించానని చిన్న అప్పన్న చెప్పినట్లు తెలిసింది. 'తిరుమల వ్యవహారాలతో మీకేం పని నెయ్యి సరఫరాదారులు, డెయిరీల ప్రతినిధుల వివరాలను 2022లో ప్రొక్యూర్‌మెంట్ జీఎం నుంచి ఎందుకు సేకరించారు తర్వాత నెయ్యి నమూనాలను మైసూరులోని సీఎఫ్‌టీఆర్ఐ ల్యాబ్‌కు ఎందుకు పంపాల్సి వచ్చింది? ఇందులో అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రమేయం ఉందా?' అంటూ సిట్ అధికారులు ప్రశ్నించగా సుబ్బారెడ్డితో ఉన్న అనుబంధంతోనే తిరుమలకు వచ్చి వెళ్లేవాడినని మాత్రమే చిన్న అప్పన్న చెప్పినట్లు సమాచారం. మిగిలిన ప్రశ్నలకు మౌనం వహించారని, పదేపదే అడిగినా స్పందించలేదని తెలిసింది.

**మీ ప్రమేయం ఎంత?:** నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్స్ కలసి ఉన్నాయని 2022 ఆగస్టులో నివేదిక వచ్చాక కూడా భోలేబాబా, శ్రీవైష్ణవి డెయిరీ, ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల నుంచి సరఫరా కొనసాగించడంలో మీ ప్రమేయం ఏమాత్రమని ప్రశ్నించగా, తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఒక్క సరఫరాదారుడిపైనా వైవీ సుబ్బారెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని



అడగ్గా తనకు తెలియదని చెప్పినట్లు సమాచారం. భోలేబాబా డెయిరీ ఏజెంట్ పీపీ శ్రీనివాస్‌ను కిలోకు రూ.25 చొప్పున కమీషన్ ఎందుకు అడిగారు అప్పటికే ఆ సంస్థ కల్తీ నెయ్యి సరఫరా చేస్తోందని మీకేమైనా తెలుసా కమీషన్ ఇవ్వకపోవడంతోనే ప్రీమియర్ అగ్రిఫుడ్స్‌ను తెరపైకి తీసుకొచ్చి కాంట్రాక్టు దక్కేలా చేశారా ప్రీమియర్ అగ్రిఫుడ్స్ నుంచి హవాలా ఏజెంట్ ద్వారా రెండు దఫాలుగా రూ.50 లక్షలు తీసుకున్నది వాస్తవమేనా లంచాలు తీసుకోవడం ఇదే మొదటిసారా లేక అంతకుముందూ తీసుకున్నారా అంటూ అధికారులు ప్రశ్నించగా చిన్న అప్పన్న స్పందించలేదని తెలిసింది. అయినవారికి నెయ్యి సరఫరా కాంట్రాక్టు దక్కేలా 2020లో టెండరు నిబంధనలు మార్చడంలో మీ ప్రమేయం నిజమేనా ఆ సమయంలో సహకరించిన టీటీడీ అధికారులు ఎవరు అని అడగ్గా తాను ఎవరితోనూ మాట్లాడలేదని చెప్పినట్లు సమాచారం. విచారణ అనంతరం చిన్న అప్పన్నను తిరుపతి తూర్పు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మళ్లీ ఇవాళ విచారించనున్నారు. ఈ నెల 21 వరకు విచారణ కొనసాగనుంది.

# చిక్కుల్లో దర్శకుడు రాజమౌళి!

**సరూర్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదు**

**హైదరాబాద్‌లో జరిగిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్**

**దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళిపై కేసు నమోదు**



టాలీవుడ్ అగ్ర దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల జరిగిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో హనుమంతుడిపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.

**అసలేం జరిగింది**

మహేశ్‌బాబు హీరోగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో వారణాసి చిత్రం రానుంది. ఇటీవల ఈ సినిమా టైటిల్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. అయితే గ్లింప్ రిలీజ్ సందర్భంగా చిన్న సాంకేతిక లోపం తలెత్తడంతో ఈవెంట్‌కు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో రాజమౌళి భావోద్వేగానికి గురయ్యారు. తనకు దేవుడి మీద నమ్మకం లేదని అన్నారు. " మా నాన్న నా దగ్గరకు వచ్చి 'హనుమంతుడి వెనక ఉండి నడిపిస్తాడు' అని చెప్పారు. ఇలా జరిగిన వెంటనే కోపం వచ్చింది. నా భార్యకు హనుమంతుడు అంటే చాలా ఇష్టం. ఆయనను తన స్నేహితుడిలా భావిస్తుంది. నా భార్య మీద కూడా కోపం వచ్చింది. ఇలానేనా ఆయన చేసేది అనిపించింది" అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


# టీటీడీ పరకామణి కేసు

**కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు**

**నిందితులు, సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు**

**ఏపీ సీఐడీ డీజీకి స్పష్టమైన ఆదేశాల జారీ**

**సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో కీలక పరిణామం**




తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరైన టీటీడీ మాజీ సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం... కేసులోని నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌తో పాటు ఇతర సాక్షులందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఏపీ సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హాని కలగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. విచారణ సమయంలో అనవసర ఇబ్బందులు తలెత్తకుండా, సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే కొన్ని రోజుల క్రితం సతీశ్ కుమార్ మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసును, ఆ తర్వాత హత్య కేసుగా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కేసు తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.


# అంబులెన్స్‌కు మంటలు.. వైద్యుడు, నవజాత శిశువు సహా నలుగురి సజీవ దహనం

**గుజరాత్‌లో అంబులెన్స్‌లో చెలరేగిన మంటలు**

**మెరుగైన వైద్యం కోసం అహ్మదాబాద్‌కు తరలిస్తుండగా ఘటన**

**ముగ్గురికి గాయాలు, సమీప ఆసుపత్రికి తరలింపు**

**ప్రమాద కారణాలపై ఫోరెన్సిక్ నిపుణులతో దర్యాప్తు**



గుజరాత్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అర్వల్లీ జిల్లా మొదాస పట్టణం సమీపంలో ఓ అంబులెన్స్‌లో మంటలు చెలరేగి నవజాత శిశువు, డాక్టర్ సహా నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మరో ముగ్గురు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుట్టిన తర్వాత అనారోగ్యానికి గురైన ఒక రోజు పసికందును మెరుగైన చికిత్స కోసం మొదాసలోని ఆసుపత్రి నుంచి అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో మొదాస-ధన్సురా రహదారిపై అంబులెన్స్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పసికందుతో పాటు ఆ చిన్నారి తండ్రి జిగ్నేష్ మోచీ (38), డాక్టర్ శాంతిలాల్ రెంటియా (30), నర్సు భూరిబెన్ మానత్ (23) అక్కడికక్కడే మృతి చెందారు. అంబులెన్స్ వెనుక భాగంలో మంటలు చెలరేగడాన్ని గమనించిన డ్రైవర్ వాహనాన్ని నెమ్మది చేశాడు. ముందు సీట్లలో కూర్చున్న డ్రైవర్ అంకిత్ ఠాకూర్, జిగ్నేష్ బంధువులు గౌరంగ్ మోచీ, గీతాబెన్ మోచీ గాయాలతో బయటపడ్డారు. వెనుక భాగంలో ఉన్న నలుగురూ మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేలోపే జరగరాని నష్టం జరిగిపోయింది. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దించినట్లు జిల్లా ఎస్పీ మనోహర్‌సిన్హ్ జడేజా తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చరిత్రను చెక్కిన అతివలు







అమెరికా అంతర్యుద్ధం ముగిసి బానిసత్వం రద్దయినా నల్ల జాతీయుల పట్ల వివక్ష తగ్గలేదు. అది చాలా సందర్భాల్లో అధికారికంగానే ఉండేది. ఆ పరిస్థితిని మార్చిందీ మరో మహిళే. బస్సులో కొన్ని సీట్లలో (అవి ఖాళీగా ఉన్నా సరే) నల్ల జాతీయులు కూర్చోకూడదు అనే నిబంధనకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టిన రోసా పార్క్స్ అనే మహిళను అమెరికన్ పౌరహక్కుల ఉద్యమానికి ఆద్యురాలిగా భావిస్తారు. చెప్పడం మొదలుపెడితే చరిత్రను మార్చిన ఇలాంటి మహిళల జాబితా చాలా పెద్దగానే ఉంటుంది. %'ఇంత బక్కప్రాణం రాసిన ఓ పుస్తకం యుద్ధానికి దారితీసిందంటే నమ్మలేకపోతున్నాను' అమెరికన్ అధ్యక్షులలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన అబ్రహం లింకన్ అన్న మాటలివి. అంకుల్ టామ్స్ కేబిన్ పుస్తకంతో బానిసత్వానికి వ్యతిరేకంగా భావోద్వేగాలను రగిలించి అమెరికాలో అంతర్యుద్ధానికి బాటలువేసిన హేరియట్ బీచర్ స్టోవె ఆ రచయిత్రి. లింకన్ ఆ మాటలు అన్నాడా లేదా అన్న విషయం మీద సందేహాలు ఉన్నా ఆ పుస్తకం ప్రభావం మీద మాత్రం ఎవరికీ అనుమానం లేదు. మేడం క్యూరీ నుంచి సావిత్రిబాయి పూలే వరకు లోకం దృష్టినే మార్చేసిన స్త్రీమూర్తులు ఎందరో! రచయిత్రి అంటే అగాథా క్రిస్టీ, రాణి అంటే రుద్రమ, వ్యోమగామి అంటే సునీతా విలియమ్స్ ఇలా ఏ రంగాన్ని తల్చుకున్నా ఓ మహిళ పేరు గుర్తుకొచ్చి తీరుతుంది. మరి మహిళ అన్న కారణంగానే ఎన్ని అద్భుతాలు సాధించినా కూడా పట్టించుకోని పేర్ల సంగతేంటి! వారిని గుర్తుచేసుకోవాల్సిన అందరితో పంచుకోవాల్సిన సమయమిది! చెంగీజ్ ఖాన్! చరిత్రతో పరిచయం ఉన్నా లేకపోయినా ఆ పేరు విననివారు అరుదు. క్రూరమైన రాజుగానే కాదు సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, వ్యూహాలను రచించడంలోనూ తనకు తానే సాటి. చెంగీజ్ ఖాన్ తర్వాత ఆ ఉద్ధృతిని కొనసాగించిన వారసుడు తన మనవడు కైదు. ఓపక్క తన రాజ్యాన్ని కాపాడుకోవడమే కాదు, చెంగీజ్ ఖాన్ మరో వారసుడైన కుబ్లయి ఖాన్‌తో ఆధిపత్య పోరులోనూ కైదు తలమునకలుగా ఉండేవాడు. ఆ పరిస్థితుల్లో తనకు అండగా నిలిచిన వ్యక్తి 'కుటులున్'. ఎడారి ప్రాంతంలో, కరకు సైనికుల మధ్య, మగవాడి మాటే వినిపించాలనే పరిస్థితుల్లో కైదు బిడ్డ కుటులున్ గుర్రపు స్వారీ దగ్గర నుంచి కత్తియుద్ధం వరకు ప్రతి యుద్ధకళలోనూ ఆరితేరింది. అన్నిటికంటే ప్రత్యేకం ఏమిటంటే శత్రువుతో నేరుగా తలపడే మల్లయుద్ధంలో కుటులున్‌ని కొట్టినవాడు మంగోలియాలోనే లేడట. తన తండ్రితోపాటు నేరుగా యుద్ధభూమికి వెళ్లే కుటులున్ ఎన్నో సమరాల్లో తనకు విజయాన్నందించింది. యుద్ధంలోనే కాదు యుద్ధతంత్రం రచించడంలోనూ, రాజ్యాన్ని పాలించడంలోనూ కుటులున్ సలహాలను కైదు తు.చ. తప్పకుండా పాటించేవాడు. తనకు ఎంతోమంది మగపిల్లలు ఉన్నా%ౌ% కుటులున్‌నే తన సింహాసనానికి వారసురాలిగా ప్రకటించాడనే కథా వినిపిస్తుంది. అంతటి శక్తిమంతురాలిని సైతం చరిత్ర విస్మరించింది. ప్రతి రాజు గురించీ, తను స్థాపించిన వంశాల గురించీ, అందులోని సవాలక్ష రాజుల గుణగణాల గురించీ వివరించే చరిత్రకారులు కుటులున్ ఉన్న విషయాన్నే మర్చిపోయారు. మార్కోపోలో తన యాత్రాసాహిత్యంలో కనుక కుటులున్ గురించి చెప్పి ఉండకపోతే అసలు అలాంటి వ్యక్తి ఉందనే విషయం కూడా ఎవరికీ తెలిసి ఉండేది కాదు. వైద్యం నుంచి విజ్ఞానం వరకు మానవజాతి మనుగడ సాగించిన ప్రతీ రంగంలోనూ ఇలాంటి ఉదాహరణలు కనిపిస్తూనే ఉంటాయి. అణువణువునా అలసత్వం! ఈమధ్య వచ్చిన ఓపెన్‌హైమర్ సినిమాతో అందరికీ అణుబాంబు వెనుక ఉన్న ప్రయత్నాల గురించి తెలిసింది. అందుకోసం ఆరంభించిన 'మేన్‌హటన్ ప్రాజెక్ట్' గురించీ తెలిసింది. అయితే ఇందులో షెన్ షియంగ్ గురించి ఎవరికీ తెలియనే తెలియదు. నిజానికి షెన్ లేకపోతే ఈ ప్రాజెక్ట్ అసలు ముందుకు కదిలేదే కాదు. ఐన్‌స్టీన్ సైతం అసాధ్యం అనుకున్న క్వాంటం ఎంటాగిల్‌మెంట్ అనే సిద్ధాంతాన్ని షెన్ నిరూపించారు. యురేనియంని వేర్వేరు ఐసోటోప్స్‌గా విడగొట్టారు. విచిత్రం ఏమిటంటే%ౌ% అణువుల మీద తను చేసిన ఓ పరిశోధనకుగాను తన శిష్యులైన ఇద్దరు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది కానీ, తన పేరు కూడా బయటకు రానివ్వలేదు. ప్రత్యేకించి విన్నప్పుడు ఈ వివక్ష మరీ కఠినంగా ఉండవచ్చు కానీ%ౌ% కాస్త లోతుగా గమనిస్తే చరిత్ర మరుగుపరచిన ఇలాంటి మహిళా శాస్త్రవేత్తల జాబితా చాలా పెద్దగానే కనిపిస్తుంది. వాటిలో ప్రముఖంగా వినిపించే మరో పేరు రోసాలిండ్ ఫ్రాంక్లిన్. మన శరీరం జన్యువులు అనే నిచ్చెనలాంటి పదార్థాలతో నిర్మితం అయ్యిందని ప్రతిపాదించడమే కాకుండా, ఏకంగా వాటి ఫొటోనూ తీశారు రోసాలిండ్. అంతేకాదు! తను చేసిన పరిశోధనల ఆధారంగానే విషవాయువులను ఎదుర్కొనే గ్యాస్ మాస్కులను సైన్యం రూపొందించగలిగింది. వైరస్‌ల మీద రోసాలిండ్ చేసిన సూత్రాల ఆధారంగా పరిశోధన చేసినవారికీ నోబెల్ దక్కింది. తను మాత్రం అనామకంగా మిగిలిపోయింది. ఇప్పుడు మనం రోజూ తల్చుకునే భూతాపానికి కారణమైన 'గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్'ను కూడా ఓ మహిళా శాస్త్రవేత్తే కనుగొన్నారు. తన పేరు యూనిస్ ఫుట్. ఓ వైజ్ఞానిక సమావేశంలో మహిళలకు ప్రవేశం లేకపోవడంతో తన స్నేహితుడిని బతిమాలి, తన సిద్ధాంతాన్ని అక్కడ వినిపించారు యూనిస్. ఇంత జరిగినా అదే సిద్ధాంతాన్ని మూడేళ్ల తర్వాత ప్రతిపాదించిన ఓ మగ శాస్త్రవేత్త పేరు మీదుగా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ చలామణి అవుతున్నది. వీళ్లే కాదు! క్షయవ్యాధికి, ఆ మాటకు వస్తే ఏ వ్యాధికైనా ఉండే మందును నేరుగా రక్తంలోకి కలవగలిగే ఇంజెక్షన్‌లా మార్చే పద్ధతిని కనుగొన్న అలిస్ బాల్‌బీ మనుషుల్ని అంతరిక్షంలోకి పంపడంలో నాసాకు ఉపయోగపడేలా సిద్ధాంతాలు రూపొందించిన గణిత శాస్త్రవేత్త కేథరిన్ జాన్సన్‌బీ ఇచ్చిపుచ్చుకోవడంలో మనిషి తత్వం గురించి అనూహ్యమైన సిద్ధాంతాలు వెలువరించిన ఆర్థికవేత్త ఎలినార్ ఆస్ట్రామ్‌బీ పల్సర్స్ అనే వింత తారలను కనుగొన్న జోసెలిన్ బెల్ వీళ్లందరి పేర్లూ విజ్ఞానశాస్త్రంలో ఉన్నవారికి కూడా తెలియకపోవచ్చు. పైగా వీళ్లలో ప్రతి ఒక్కరిదీ ఓ కన్నీటి గాథ. కేథరిన్ ఓ ల్యాబ్ ప్రమాదంలో చనిపోతే ఆమె సిద్ధాంతాన్ని తన పేరున ఆపాదించుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. ఎలినార్ సిద్ధాంతాలన్నీ ఆచరణలో అద్భుతాలు చేశాక కానీ తనకు గుర్తింపు రాలేదు. మైళ్ల కొద్దీ పేపర్లను పరిశీలించిన జోసెలిన్ పల్సర్లను కనుగొంటే, తన పై అధికారికి నోబెల్ దక్కింది. ఈ వివక్ష కేవలం శాస్త్రవేత్తల విషయంలో మాత్రమే కాదు. మొదట్లో చెప్పుకొన్నట్టుగా రాణుల దగ్గరనుంచీ రచయిత్రుల వరకూ మహిళల ప్రతిభను ఓరకంటితో కూడా చూడని నిర్లక్ష్యం చరిత్రపుటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. చారిత్రక తవ్వకాల్లో బయటపడిన తొలి రచన 'ఎన్‌హెడున' అనే మహిళదే అని చెబుతున్నారు. క్రీస్తుపూర్వం రెండువేల సంవత్సరంలోనే తను మట్టి పలకల మీద రాసిన పద్యాలు, స్తోత్రాలు బయటపడ్డాయి. మార్కోపోలో కంటే వెయ్యేళ్ల ముందుగా యాత్రాసాహిత్యాన్ని రాసిన ఎగేరియా గురించీ ఎవరికీ తెలియదు. టిబెట్ మీద చైనీయుల దురాక్రమణను అడ్డుకునేందుకు 600 మంది వీరులతో కదం తొక్కిన 'అని పచెన్' ఇప్పటికీ మనకు అపరిచితురాలే.

## మన సంగతేంటి?

భారతీయ సమాజంలో స్త్రీల పట్ల వివక్ష గురించి సానుకూలంగానూ, ప్రతికూలంగానూ వాదించే విశ్లేషణలు కొత్తేమీ కాదు. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివక్షే ఇక్కడా కాస్త ఎక్కువ తక్కువగా ఉందనే విషయాన్ని ఒప్పుకోక తప్పదు. రాణులకూ తప్పలేదు: మన చరిత్రలో రాజులకే కాదు%ౌ% రాణుల పాత్రకీ కొదవలేదు. దాతృత్వానికి దీటైన అహల్యాబాయి హెూల్కర్, దిల్లీ సుల్తానత్‌ను ఏలిన రజియా పేర్లు అందరికీ పరిచయమే. కానీ శాతవాహన వంశం కుప్పకూలిపోకుండా నిలబెట్టిన నయనిక కేవలం చరిత్ర విద్యార్థులకే పరిచయం. తన భర్త మొదటి శాతకర్ణి అర్ధంతరంగా చనిపోయిన తర్వాత, కుమారుడిని గద్దె మీద ఉంచి పాలించిన వ్యక్తిగా నయనికను గౌరవిస్తారు. కానీ నయనికతో పాటుగా కశ్మీరును పాలించిన రాణి సుగంధ, రాజా విక్రమాదిత్యుడి కూతురిగా తనకు దీటుగా 20 ఏళ్లు పాలించిన ప్రభావతి%ౌ% ఇలా మనం మర్చిపోయిన రాణుల జాబితా కూడా పెద్దదే! ముగ్గురు వైద్యుల కథ: ఆనంది గోపాల్, కాదంబిని గంగూలి, రుక్మాబాయి. ఈ మూడు పేర్లు కొత్తగా వినిపించవచ్చు. కానీ ఆడపిల్లలు చదువుకోవడమే అసాధ్యం అనే రోజుల్లోనే సవాలక్ష పరిమితులను, అవమానాలను ఎదుర్కొని డాక్టర్ పట్టా పొందిన తొలి భారతీయ మహిళలు వీరు. 1886లో డాక్టర్ అయిన ఆనందిబాయి, ప్రసవసమయంలో మహిళలకు సరైన చికిత్స అందాలనీ%ౌ% దానికోసమే తన వృత్తి సాయపడాలనీ అనుకున్నారు. కానీ తన కల నెరవేరకుండానే 21 ఏళ్లకే చనిపోయారు. అదే ఏడాది డాక్టర్ డిగ్రీ అందుకున్న మరో వ్యక్తి కాదంబిని మాత్రం సుదీర్ఘకాలం ప్రాక్టీస్ చేయడమే కాకుండా అసోం తేయాకు కార్మికుల దగ్గర నుంచి, బీహార్ బొగ్గు కార్మికుల వరకూ పేదల ఆరోగ్యం కోసం అసాధారణ కృషి చేశారు. కాదంబిని కాలంలోనే వైద్యవృత్తి చేపట్టిన రుక్మాబాయిది మరో సాహసగాథ. బలహీన వర్గాల నుంచి వచ్చిన రుక్మాబాయి వైద్యపట్టా అందుకోవడమే కాకుండా వివాహ వ్యవస్థలో ఉన్న లోపాల మీద ఆమె చేసిన పోరాటంతోనే %బాస్త్రవ శీట జశీఅంవత్ ా్ఞ్% అనే చట్టం కూడా రూపొందింది. నిశ్శబ్దంగా నేలకొరిగిన యోధులు: స్వేచ్ఛ ఎంత విలువైందో దాన్ని కోల్పోయినప్పుడే తెలుస్తుంది. అందుకే ఇప్పటికీ మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల గురించి తల్చుకుంటూనే ఉంటాం. కానీ అందులో మహిళల శాతం తక్కువే. అలాగని వారి పాత్రకేమీ కొదవ లేదు. మనం గాంధీ పేరు విన్నాం కానీ 'బుఢీ గాంధి' (వృద్ధ గాంధి) అనే పేరు విని ఉండం కదా! తన అసలు పేరు మాతంగిని హజ్రా. గాంధీజీ బోధనల స్ఫూర్తిగా సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహంలాంటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఓసారి తనే స్వయంగా ఆరువేల మందిని కూడగట్టుకుని ఓ ఊరేగింపును తలపెట్టారు. వేలమందిని ముందుండి నడిపిస్తున్న మాతంగిని మీద పోలీసులు తూటాలు పేల్చినా సరే జెండా పట్టుకునే నేలకొరిగారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా అసోంలో భారతీయ జెండాతో ముందుకు నడుస్తూ, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నినదిస్తూ తుపాకులకు బలైన మరో మహిళ కనకలతా బారువా. తన వయసు 18 ఏళ్లే. వీరే కాదు తన పక్కనే నడుస్తున్న భర్త చనిపోయినా, ఊరేగింపును ముందుకు నడిపించిన తారారాణిబీ ఉరిశిక్ష పడిన కొడుకును చూసి నిబ్బరంగా ఉండమని ధైర్యం చెప్పిన మూల్‌మతి ఇలా స్వాతంత్ర్య పోరాటంలో అడుగడుగునా అండగా నిలిచిన మహిళలు ఎందరో. అంతదాకా ఎందుకు! మగవారు తూటాలకు నేలకొరిగినా, జైళ్లలో మగ్గినా ఇంటిని చూసుకుంటూ పిల్లలకు దేశభక్తిని నూరిపోస్తూ మరో తరాన్ని పోరుకు సిద్ధం చేసిన స్త్రీలను ఎలా మర్చిపోగలం. రష్యన్ విప్లవంలో ఇలాంటి వీరవనితలకు సంకేతంగా మాక్సిం గోర్కి రాసిన 'అమ్మ' నవల ఓ సంచలనం. అలాంటి అమ్మలు మనకు అడుగడుగునా ఉన్నారు! వారిని మర్చిపోయాం అంతే! మునుపటితో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగాలు చేసే స్త్రీల శాతం, చదువుకునే బాలికల సంఖ్య, నాయకత్వ స్థానంలో ఉన్న మహిళల స్థాయిల్లో మార్పు కచ్చితంగా ఉంది. కానీ ఇప్పటికీ వివక్ష నేరుగా కాకున్నా నిశ్శబ్దంగా మహిళల ఎదుగుదలను, ప్రయాణాన్ని ప్రభావితం చేస్తూనే ఉంది. ఇంట్లో తెలిసో తెలియకుండా మాట్లాడే మాటల దగ్గర్నుంచీ పనిచేసే మహిళల ప్రతిభను గుర్తించడంలో అలసత్వం వరకు అసమానత వివిధ రూపాల్లో ఉంది. దాన్ని గుర్తించి సరిదిద్దుకోవాల్సిన సమయమిది. లేకపోతే మరో పదేళ్ల తర్వాత మరో కథనం రాసేటప్పుడు కంప్యూటర్ యుగం సైతం గుర్తించని మహిళల ప్రతిభ అని మరో విశ్లేషణ చేసుకునే దుస్థితి వస్తుంది.

## కంప్యూటర్ యుగం తన చలవేనా!

కంప్యూటర్ లేని లోకాన్ని ఊహించలేం. అదేవిధంగా తను లేని కంప్యూటర్‌నీ ఊహించలేం. అది బిల్‌గేట్సో, స్టీవ్ జాబ్సో కాదు%ౌ%. అడా లవ్‌లేస్! ప్రముఖ కవి బైరన్ కుమార్తె అడా. తనకు కొడుకు పుడతాడని తెగ ఆశపడిన బైరన్, అడా జననంతో చిరాకుపడిపోయాడు. పసివయసులోనే తనను, తల్లిని ఇంటి నుంచి బయటకు పంపేశాడు. తండ్రి నిరాదరణ, తల్లిదండ్రుల మధ్య గొడవలు, అనారోగ్యాల మధ్య అడా చదువులో సాంత్వన వెతుక్కుంది. ఆ ఆసక్తితోనే ప్రముఖ శాస్త్రవేత్త చార్లెస్ బాబేజ్‌తో స్నేహం చేసింది. బాబేజ్ రూపొందించిన యంత్రాన్ని తొలి కంప్యూటర్‌గా అందరూ పరిగణిస్తారు. నిజానికి ఆ యంత్ర రూపకల్పన వెనకాల బాబేజ్ ఉద్దేశం, లెక్కల్ని మరింత సులభతరం చేయడం. కానీ అడా అలా కాదు! ఆ యంత్రం అద్భుతాలు చేయబోతున్నదని తను ఊహించింది. దాన్ని ప్రచారం చేసేందుకు వ్యాసాలు రాసింది. అప్పటి శాస్త్రలోకం ఓ జడపదార్థంగా భావిస్తున్న ఆ యంత్రాన్ని అందరికీ పరిచయం చేసింది. అంతేకాదు! దాన్ని ఎలా వినియోగించుకోవచ్చో చెబుతూ అడా రాసిన ఓ అల్గారిథమ్‌ను చరిత్రలోనే తొలి కంప్యూటర్ ప్రోగ్రాంగా పరిగణిస్తారు.

వివక్ష ఉంది అందుకు కారణం లేదు!

లోకాన్ని మార్చిన శాస్త్రవేత్తలు ఎవరు? అని గూగుల్‌ని అడిగితే ఇంచుమించుగా మగవారి ఫోటోలే చూపిస్తోందా! ఒక వృత్తి గురించో, సందర్భం గురించో అడిగితే మగవారి బొమ్మలే కనిపిస్తున్నాయా! సామాజికంగా మనం దేనికైతే ప్రాముఖ్యం ఇస్తామో దానినే ఇంటర్నెట్ ప్రతిఫలిస్తుంది. ఆ ఫలితాలనే మళ్లీ మనం తలకెత్తుకుంటాం. ఇలా కంప్యూటర్ యుగంలోనూ వివక్ష ఓ విషవలయంలా మారుతోందని పరిశోధకులు కనుగొన్నారు. రంగాల్లో మహిళల పట్ల తీవ్ర వివక్ష ఉందని చెప్పక్కర్లేదు. ఇందుకు పాఠశాలే తొలి వేదికగా మారడం బాధాకరం. ఉపాధ్యాయులు లెక్కల్లో మగపిల్లలను ప్రోత్సహించినంతగా, వారి పనితీరును బేరీజు వేసినంతగా ఆడపిల్లలను పట్టించుకోవడం లేదని న్యూయార్క్ యూనివర్సిటీలో జరిగిన ఓ పరిశోధన తేల్చింది. ఆ ప్రభావం వారి మార్కుల మీద కనిపించగానే, ఆడపిల్లలకు లెక్కలు రావు అని తేల్చేస్తున్నారు. అసలు లెక్క వివక్షే! మగవారు ఏడవకూడదు, ఏడ్చినా వినిపించకూడదనే భావన మనకు కొత్త కాదు. దీని మూలం పసివయసులో ఉండటమే ఆశ్చర్యం. పిల్లల ఏడుపు పెద్దగా, అసౌకర్యంగా వినిపిస్తే అది కచ్చితంగా ఆడపిల్లల ఏడుపే అనీ అదే సన్నగా, నిదానంగా వినిపిస్తే మగవారి ఏడుపని అందరూ అనుకుంటారట. ఆడపిల్లలు రిస్క్ తీసుకోవడానికి భయపడతారు. అందుకే వాళ్లు చాలా వృత్తులకు అనర్హులు అనేది ఓ బలమైన భావన. స్వీడన్ పరిశోధకులు ఇది తప్పని తేల్చారు. సామాజిక పరిమితులు కనుక లేకపోతే ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో ఆడ, మగ అనే తేడా లేదని విశ్లేషించారు. 15-20 ఏళ్ల లోపు కొందరు మహిళల మనస్తత్వాన్ని నిశితంగా గమనించాక చెప్పిన మాట ఇది. ఆడపిల్లలు తక్కువ అని చెప్పే కబుర్లన్నీ తప్పని నిరూపిస్తున్నాయి పరిశోధనలు. మరోవైపు చిత్రంగా భాషా నైపుణ్యాల విషయంలో మగపిల్లలతో పోలిస్తే ఆడపిల్లలే మరింత చురుగ్గా ఉండగలరని నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ పరిశోధకులు అంటున్నారు. తప్పులు లేకుండా రాయడం, వాక్యనిర్మాణం లాంటి భాషాపరమైన అంశాలలో బాలికలదే పైచేయి అని స్కాన్ ఆధారంగా నిరూపించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ ఈ నాలుగు రంగాలను కలిపి అంటారు. ఈ రంగాల్లో రాణించాలంటే చాలా తెలివితేటలు ఉండాలని, అది మగవారికే సాధ్యమని ఓ అభిప్రాయం. అందుకే ఈ రంగాల్లో ఇంట్లో ఆడపిల్లలను చదివించేందుకు కానీ అందులో ఉపాధిలో ప్రోత్సహించేందుకు కానీ అంతగా చొరవ చూపడం లేదు. జెండర్ గ్యాప్ రిపోర్ట్ అనే నివేదిక ప్రకారం 146 దేశాల్లోని ఈ అసమానతను గ్రహించే ప్రయత్నం చేసింది. ఊహించనట్టుగానే కేవలం 29.2 శాతం మహిళలు మాత్రమే ఈ రంగాల్లో నిలదొక్కుకుంటున్నారు. మిగతా రంగాల్లో ఇది 49.3 శాతం ఉంది. దీన్నిబట్టి ఎంతటి వివక్ష ఉందో గ్రహించవచ్చు. మరీ ముఖ్యంగా లెక్కలు, సివిల్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఈ వివక్ష మరింత స్పష్టంగా కనిపించింది. ఇలాంటి గణాంకాలన్నీ చూసిన కొందరు శాస్త్రవేత్తలకు అసలు నిజంగానే లెక్కల్లాంటి అంశాలను నేర్చుకోవడంలో ఆడ, మగ తేడా ఉంటుందా అనే అనుమానం వచ్చింది. దానికోసం విస్కిన్‌సన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు 86 దేశాల్లో లెక్కలు చదువుకునే విద్యార్థులను గమనించారు. ఛాందసంగా ఉండే ప్రాంతాల్లో ఆడపిల్లల లెక్కల నైపుణ్యం కాస్త తక్కువగానే కనిపించింది. అదే అభివృద్ధి చెందిన/చెందుతున్న దేశాల్లో ఆడపిల్లలు గణితశాస్త్రంలో మగవారితో సమానంగా నిలిచారు. దీన్నిబట్టి సమాజం కనుక సమానంగా ప్రోత్సహిస్తే%ౌ% ఏ నైపుణ్యంలో అయినా లింగపరమైన ఎక్కువతక్కువలు ఉండవని తేలింది.

# మనకొద్దీ మోనోడైట్




బరువు తగ్గాలనుకునేవాళ్లు రకరకాల డైట్ ప్లాన్‌లు ఫాలో అవుతుంటారు. పక్షం రోజులు పని గట్టుకొని కడుపు మాడ్చుకుంటారు. లాభం లేదనుకొని మళ్లీ వెనక్కి తగ్గుతారు. కానీ, వెయిట్ లాస్ కోసం తహతహలాడుతున్న వారికోసం ఇప్పుడు నయా ట్రెండ్ ఒకటి పరిచయమైంది. అదే మోనో డైట్. ఈ విధానంలో రోజంతా గానీ, ఒక భోజనంలో గానీ ఒకే రకమైన ఆహారం తీసుకోవడమే మోనో డైట్ సూత్రం. ఉదాహరణకు ఒక రోజు కేవలం అరటిపళ్లు మాత్రమే ఆరగించాలి. ఇంకోరోజు కేవలం గుడ్డు వెరైటీలపై ఆధారపడాలి. ఇలా చేయడం వల్ల సులువుగా బరువు తగ్గొచ్చని కొందరు చెబుతున్నారు. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చాలామంది సెలెబ్రిటీలు దీన్ని ఫాలో అవుతున్నారు. ఆ స్టార్లను అభిమానించే వాళ్లు సైతం ఈ విధానానికి జై కొడుతున్నారు. ఈ పద్ధతిలో బరువు తగ్గడం సాధ్యమేనా అంటే.. భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## కీడే ఎక్కువ

మొదట్లో బరువు తగ్గినట్టు అనిపించినా, మోనోడైట్ వల్ల నష్టాలే ఎక్కువ అంటున్నారు పోషకాహార నిపుణులు. 'ఈ డైట్ వల్ల శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలూ అందవు. ఫలితంగా దీర్ఘకాలంలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి' అని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, మోనోడైట్ వల్ల శరీర మెటబాలిజం మందగిస్తుంది. సరైన ప్రొటీన్లు, ఫైబర్ లేని ఆహారం వల్ల కండరాల శక్తి తగ్గుతుంది. బరువు తగ్గడం మాట అటుంచితే.. జీవక్రియలు పట్టు తప్పే ప్రమాదం ఉందంటున్నారు. పైగా, ఈ తరహా డైట్‌ను మొదట్లో ఉత్సాహంగా పాటించినా.. పోనుపోనూ బోర్ కొట్టేస్తుంది. ఇలాంటి షరతులతో కూడిన డైట్ దీర్ఘకాలం కొనసాగించడం సాధ్యం కాదంటున్నారు నిపుణులు. మొండిగా పాటించినా.. మోనోడైట్ వల్ల ప్రయోజనాల కన్నా దుష్పరిణామాలే ఎక్కువని వాళ్లు తేల్చి చెబుతున్నారు.

## కొవ్వు కరగదు

కొన్ని రోజులపాటు ఈ డైట్ ఫాలో అయితే బరువు తగ్గినట్టు అనిపించవచ్చు. కానీ, ఇది ఎక్కువగా శరీరంలో నీటిని తగ్గిస్తుందే కానీ, కొవ్వును కరిగించదని నిపుణులు చెబుతున్నారు. మళ్లీ రెగ్యులర్ డైట్‌కు మళ్లినప్పుడు మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, తగినంత శారీరక శ్రమ చేస్తుంటే.. క్రమపద్ధతిలో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల, మోనోడైట్‌కు బదులుగా పోషకాలన్నీ సమతులంగా ఉండే ఆహారం తీసుకుంటేనే మేలు.

## రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలు
# ఇవి తరచూ తీసుకుంటే గుండె పోటు రాదు

మన శరీరంలో జీర్ణాశయం జీర్ణం చేసే ఆహారాలలో ఉండే పోషకాలను రక్తం గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. అలాగే ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. రక్తం మనకు ఇంధనం లాంటిది. కానీ కొన్ని కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీర్ఘకాలంలో ఇలా జరిగితే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలను మనం తరచూ తినాలి. దీంతో రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసుకోవచ్చు. అయితే అందుకు ఏయే ఆహారాలు ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల రక్తనాళాలు క్లియర్ అవడమే కాక గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

### చేపలు, పసుపు..

వారంలో కనీసం 2 లేదా 3 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలుగా పనిచేస్తాయి. దీని వల్ల రక్తనాళాలు వాపులకు గురికాకుండా ఉంటాయి. దీంతో రక్తం పలుచబడుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. అలాగే పసుపును తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ప్లేట్‌లెట్ సమ్మేళనంగా పనిచేస్తుంది. దీని వల్ల రక్తం పలుచగా మారుతుంది. నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీని వల్ల గుండె పోటు నివారించబడుతుంది.

### బెర్రీలు, డార్క్ చాకొలెట్లు..



బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బ్లూబెర్రీలు, చెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు ఈ కోవకు చెందుతాయి. వీటిల్లో ఉండే యాంటీ ప్లేట్‌లెట్ లక్షణాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించబడుతుంది. అలాగే డార్క్ చాకొలెట్‌లను తింటున్నా ఫలితం ఉంటుంది. డార్క్ చాకొలెట్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే రక్తం పలుచగా మారుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. డార్క్ చాకొలెట్లను తింటే గుండె పోటు రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేసి రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# సెంటుతో చేటు



ఇంటి నుంచి బయటికి అడుగెయ్యాలంటే.. ఒంటికి సెంటు కొట్టాల్సిందే. చెమట వాసన రావొద్దన్నా, శరీరం సువాసనలు వెదజల్లాలన్నా.. బాడీ మొత్తం 'బాడీ స్ప్రే' చేసుకోవాల్సిందే! శరీరమే కాదు.. గది కూడా కమ్మటి వాసనలతో నిండిపోవాలని రూమ్ స్ప్రేలూ వాడేస్తున్నారు. ఈ సువాసనలు మనసుకు హాయినిస్తాయి. కానీ, ఆరోగ్యానికి చేటు తెస్తాయి. ఇప్పుడొస్తున్న అనేక రకాల పర్ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెష్‌నర్ల తయారీలో ప్రమాదకర రసాయనాలను వాడుతున్నారు. విభిన్నమైన సువాసనల కోసం, అవి ఎక్కువ సమయంపాటు తాజాగా ఉండటం కోసం.. బెంజీన్, ట్కస్టెరిన్, ఫార్మాల్డిహైడ్, థాలేట్స్, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ లాంటివి విరివిగా కలిపేస్తున్నారు. ఈ రసాయన సమ్మేళనాలు శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కొన్ని చర్మానికి హాని చేస్తే.. మరికొన్ని క్యాన్సర్‌కు దారితీస్తాయి.

బెంజీన్: బాడీ స్ప్రే సువాసనలు ఎక్కువ సమయంపాటు శరీరంపై ఉండేందుకు 'బెంజీన్' అనే రసాయనాన్ని వాడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే బెంజీన్‌ను 'కార్సినోజెన్'గా ప్రకటించింది. అంటే.. దీనిని దీర్ఘకాలంపాటు వాడితే క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

**స్టైరిన్:** ఇది ఓ క్యాన్సర్ కారకం. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చికాకును కూడా కలిగిస్తుంది.

**థాలేట్స్:** సువాసనలు ఎక్కువసేపు ఉండేందుకు ఎయిర్ ఫ్రెష్‌నర్లలో వీటిని వాడుతుంటారు. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను ప్రేరేపిస్తాయి. ఫలితంగా.. సంతాన సమస్యలు పెరుగుతాయి. పిండాల ఎదుగుదలపైనా ప్రభావం చూపుతాయి.

**ఎసిటాల్డిహైడ్:** ఇది నాడీవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్‌కు దారితీస్తుంది. వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్: వీటిని ఎక్కువగా రూమ్ ఫ్రెష్‌నర్ల తయారీలో వాడుతారు. ఇవి శ్వాసకోశ సమస్యలతోపాటు కళ్లు, ముక్కు, గొంతు భాగాల్లో చికాకు కలిగిస్తాయి.

# నీరసించిన ఎగుమతులు.. అక్టోబర్‌లో 11.8 శాతం తగ్గి 34.38 బిలియన్ డాలర్లకు దేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి.



ఉత్పత్తులపై అమెరికా గరిష్ఠ స్థాయి టారిఫ్‌లను విధించడంతో గత నెలకుగాను ఎగుమతుల్లో వృద్ధి రెండంకెల స్థాయిలో పతనం చెందింది. అక్టోబర్ నెలలో 34.38 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. రికార్డు హైకి వాణిజ్యలోటు41.68 బిలియన్ డాలర్లుగా నమోదుదేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి. ఉత్పత్తులపై అమెరికా గరిష్ఠ స్థాయి టారిఫ్‌లను విధించడంతో గత నెలకుగాను ఎగుమతుల్లో వృద్ధి రెండంకెల స్థాయిలో పతనం చెందింది. అక్టోబర్ నెలలో 34.38 బిలియన్‌డాలర్ల విలువైన ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. గతేడాదిఇదేనెలలోఎగుమతైన దాంతోపోలిస్తే11.8శాతం పతనంచెందాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదలచేసిననివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ 76.06 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది. కిందటేడాది ఇదే నెలలో చేసుకున్న దిగుమతులతో పోలిస్తే16.63 శాతం ఎగబాకాయి. దీంతో వాణిజ్యలోటు 41.68 బిలియన్ డాలర్లుగా నమోదైంది. సెప్టెంబర్ నెలలోనూ వాణిజ్యలోటు 31.15 బిలియన్ డాలర్లుగా నమోదైంది. బంగారంతోపాటు వెండి, పత్తి, ఎరువులు, సల్ఫర్‌ను అత్యధికంగా దిగుమతి చేసుకోవడం వల్లనే వాణిజ్యలోటు పెరిగిందని వెల్లడించింది. మరోవైపు, ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో ఎగుమతులు స్వల్పంగా పెరిగి 254.25 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో దిగుమతులు 6.37 శాతం ఎగబాకి 451.08 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో వాణిజ్య లోటు 196.82 బిలియన్ డాలర్లు. దేశీయ ఎగుమతులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లను విధించడంతో ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయని ఎఫ్ఐఈవో ప్రెసిడెంట్ ఎస్‌సీ రాహన్ తెలిపారు. దీనికితోడు అంతర్జాతీయ దేశాల ఆర్థిక పరిస్థితులు నిరాశాజనకంగా ఉండటం, అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతో ప్రధాన మార్కెట్లలో డిమాండ్ గణనీయంగాపడిపోయింది.మూడింతలైనపసిడి దిగుమతులు..ఒకవైపు ఆకాశమే హద్దుగా ధరలు దూసుకుపోయినప్పటికీ బంగారం దిగుమతులు మాత్రం భారీగా పుంజుకున్నాయి. గత నెలకుగాను 14.72 బిలియన్ డాలర్ల విలువైన పుత్తడి దిగుమతైంది. కిందటేడాది ఇదే నెలలో దిగుమతైన 4.92 బిలియన్ డాలర్లతో పోలిస్తే మూడు రెట్లు అధికమైంది. పండుగ సీజన్‌తోపాటు పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో డిమాండ్ భారీగా పుంజుకున్నదని పేర్కొంది. అలాగే వెండి దిగుమతులు కూడా 528.71 శాతం ఎగబాకి 2.71 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. అలాగే క్రూడాయిల్ దిగుమతులు మాత్రం 18.9 బిలియన్ డాలర్ల నుంచి 14.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అలాగే ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పసిడి దిగుమతులు 21.44 శాతం ఎగబాకి 41.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# ఏఐ ఎఫెక్ట్?- అమెజాన్‌లో 14,000 జాబ్స్ కట్




అమెజాన్‌లో 30,000 జాబ్స్ కట్?- కృత్రిమ మేధపై పెట్టుబడులు పెంచుతుండడమే కారణం!ఆన్‌లైన్ రిటైల్ దిగ్గజం అమెజాన్ మరోసారి పెద్దఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది.ఈసారి ఏకంగా 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే కంపెనీ చరిత్రలోనేఇదిఅతిపెద్ద ఉద్యోగాల తొలగింపు అవుతుంది.అమెజాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (పీపుల్స్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ) బెత్ గాలెట్టి మంగళవారం తమ ఉద్యోగులకు ఓ సందేశంపంపారు. అందులో"క్రమంగాఏఐపైపెట్టుబడులు పెంచుతూ, సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వ్యూహాల పరంగా మరింత బలంగా మారడానికి, అనవసరమైన లేయర్స్‌ను తొలగించడానికి కృషి చేస్తున్నాం. వినియోగదారుల ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. అందుకే వనరుల పునఃపంపిణీ చేయడానికి ఈ కీలక చర్యలు తీసుకుంటున్నాం" అని స్పష్టంగా తెలిపారు. అంతేకాదు ఈ లేఖలో, గతేడాది సీఈఓ ఆండీ జస్సీ పంపిన అంతర్గత మెమో గురించి కూడా ఆయన ప్రస్తావించారు.ఖర్చులు తగ్గించడమే లక్ష్యం!కృత్రిమ మేధ వినియోగం పెరుగుతున్న వేళ లక్షలాది మంది ఉపాధినికోల్పోతున్నారు. గత మూడేళ్లుగా వేలాది మంది ఉద్యోగులను ఇంటికిపంపినఅమెజాన్,ఈసారి ఏకంగా 14 వేల మందిని తొలగిం చనున్నట్లు అంతర్జాతీయ కథనాలు పేర్కొంటున్నాయి. అమెజాన్‌లో ప్రస్తుతం 3.50 లక్షల మంది కార్పొరేట్ ఉద్యోగులు ఉన్నారు. అందులో సుమారుగా 10 శాతం మందిని తొలగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియ మొదలైనట్లు తెలుస్తో ంది. తొలుత 1000 మందికి లేఆఫ్ నోటీసులు పంపనున్నట్లు తెలిసింది. కంపెనీ ఖర్చులను తగ్గించుకోవడం, ఏఐలో పెట్టుబడులు పెంచుకోవడంలో తీసుకున్నట్లు సమాచారం.అమెజాన్ 2 ఏళ్లుగా పరికరాలు, కమ్యూనికేషన్లు, పాడ్ కాస్టింగ్‌తో సహాఇతర విభాగాల్లోని ఉద్యోగులను తగ్గిస్తూ వచ్చింది. 2022 నుంచి ఇప్పటి వరకు 27వేల మంది ఉద్యోగులను తొలగించింది. తాజా కోతల్లో కంపెనీలోని మానవ వనరులు, పరికరాలు,సేవల విభాగాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. తొలగింపునకు సంబంధించి ఉద్యోగులను ఎలా సంప్రదించాలనే అంశంపై ఆయా విభాగాల నిర్వాహకులకు కంపెనీ ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. కొవిడ్ సమయంలో డిమాండ్ వల్ల చాలా మందిని నియమించుకున్నామని, ఇప్పుడు అవసరం లేని వారిని తొలగించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందుకు వారికి కొంత పరిహారాన్ని అమెజాన్ చెల్లిస్తుందని వివరించారు.ఏఐ ఎఫెక్ట్ఇటీవలి కాలంలో ఏఐపై చాలా పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్న అమెజాన్, ఉద్యోగులను క్రమంగా తొలగిస్తూ వస్తోంది. కృత్రిమ మేధ వినియోగం పెరగడం వల్ల రోజువారిగా జరిగే పనులను ఆటోమేట్ చేయడం జరుగుతోంది. దీనితో మరిన్ని ఉద్యోగాల కోతలకు దారితీసే అవకాశం ఉందని జూన్‌లో అమెజాన్ సీఈవో జస్సీ చెప్పారు. ఇప్పుడు ప్రభావితమయ్యే ఉద్యోగుల్లో ఎక్కువ మంది కంపెనీ ప్రధాన కార్యాలయమైన మిన్నియాపొలిస్‌లో పనిచేసేవారే ఉంటారని తెలుస్తోంది. మరోవైపు వర్క్ ఫ్రం హోమ్ చేసేవారిని స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది.


# శాలరీల్లో 45 శాతంలే తినేస్తున్నాయ్- భారతీయ మిడిల్ క్లాస్ ఆర్థిక స్థితిపై 'రెడిట్' పోస్ట్ వైరల్




ఈఎంఐల ఉచ్చులో భారతీయ మధ్యతరగతి విలవిల- నెలవారీ శాలరీల్లో 45 శాతం ఈఎంఐ చెల్లింపులకే సరి- 'రెడిట్' యూజర్ పోస్ట్ వైరల్‌మన దేశంలో ఎంతోమంది ఈఎంఐల భారంతో సతమతం అవుతున్నారు. ప్రతినెలా ఈఎంఐలను సర్దుబాటు చేసే సరికి వారి తల ప్రాణం తోకకు వస్తోంది. ఈఎంఐలకు డబ్బులను సర్దుబాటు చేసే ప్రయత్నంలో చివరకు అత్యవసరాలకూ, వైద్య ఖర్చులకూ డబ్బును మిగుల్చుకోలేని దుస్థితి దాపురిస్తోంది. ఈఎంఐల ఉచ్చులో పడి భారతదేశ మధ్యతరగతి మానవులు నలిగిపోతున్న తీరును గణాంకాలతో సహా వివరిస్తూ ఇటీవలే ఓ రెడిట్ యూజర్ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీనిపై నెటిజన్ల నడుమ వాడివేడిచర్చజరిగింది. ఈఎంఐలపై మనం చేసే కొనుగోళ్లు కూడా ఆర్థిక పురోగతేనావాటిఉచ్చులో ఇరుక్కొని మిడిల్ క్లాస్ ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోతోందా? మన ఆదాయాలను ఈఎంఐలు తినేస్తున్నాయా అనే అంశాలపై నెటిజన్లు మనసు విప్పి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆలోచింపజేసేలాఉన్న ఆ వివరాలపై మనమూ ఓ లుక్ వేద్దాం.ఆదాయాల పెరుగుదలలో స్తబ్దత : అందుకే ఈఎంఐ కొనుగోళ్లుఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, కార్లు, ఫర్నీచర్, ఇల్లు ఇలా అన్నీ ఈజీగా ఈఎంఐపై దొరుకుతున్నాయి. భారతదేశ ప్రజల తలసరి ఆదాయాలు వేగంగా పెరగడం లేదు. కానీ ద్రవ్యోల్బణం వల్ల ఖర్చులు వేగంగా పెరుగుతున్నాయని ఆ రెడిట్ యూజర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆదాయాలు బాగా పెరగాలంటే ఇంకా చాలా ఏళ్ల టైం పడుతుందని, అప్పటివరకు వేచి చూసే ఓపిక లేక ఎంతోమంది ఈఎంఐలపై వస్తువులను కొనేస్తుంటారని ఆయన తెలిపారు. ఈఎంఐ సదుపాయాన్ని వినియోగించే వారు చిన్నగా ఉన్న ఈఎంఐ అమౌంటును చూస్తున్నారే తప్ప, రాబోయే కాలంలో ప్రతినెలా తమపై పడబోయే ఆర్థిక భారాన్ని, నెలవారీ ఆదాయం నుంచి చేయబోతున్న కేటాయింపును లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. ఈఎంఐ ద్వారా వస్తువులను కొనే ప్రక్రియ చూడటానికి ఆర్థిక పురోగతిలా కనిపిస్తున్నా, వాస్తవానికి అది పేద, మధ్యతరగతి కుటుంబాలను కోలుకోలేని దెబ్బతీసే ఉచ్చులా పరిణమిస్తోందని రెడిట్ యూజర్ అభిప్రాయపడ్డారు.వేతనాల్లో 33 నుంచి 45 శాతం ఈఎంఐలకే!"భారత్‌లోని ఉద్యోగుల నెలవారీ వేతనాల్లో 33 శాతం నుంచి 45 శాతం దాకా ఈఎంఐ చెల్లింపులకే పోతోంది. ప్రస్తుతం భారత్‌లోని కుటుంబాల పొదుపులు సైతం 47 ఏళ్ల కనిష్ఠానికి తగ్గిపోయాయి. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో కుటుంబాల పొదుపుల వాటా 5.3 శాతంగానే ఉంది. 'ప్రైస్ వాటర్ హౌజ్ కూపర్స్ - పెర్ఫియోస్' సంయుక్త సర్వేలో ఈవివరాలను గుర్తించారు"అనిరెడిట్‌యూజర్ పేర్కొన్నారు.మధ్యతరగతిఈఎంఐలు, రెడిట్ యూజర్ ఏం చెప్పారుప్రతినెలా వచ్చే ఆదాయం ఎంత దానిలో ఎంత భాగాన్ని రుణాల చెల్లింపులకు కేటాయిస్తున్నారు ఈ రెండింటి నిష్పత్తిని 'డెట్ సర్వీస్ రేషియో' అని పిలుస్తారు. 'డెట్ సర్వీస్ రేషియో' 40 శాతానికిపైగా ఉండే వారిని బ్యాంకులు,ఆర్థిక సంస్థలు హైరిస్క్ కేటగిరీ వ్యక్తులుగా పరిగణిస్తాయి.

# ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్చాలా టెన్త్, బర్త్ సర్టిఫికెట్లు లేకున్నా ఇలా ఈజీగా చేంజ్ చేసుకోవచ్చు!

టెన్త్, బర్త్ సర్టిఫికెట్లు లేకున్నా మార్చుకోవచ్చు- ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పు ఇలాఆధార్ కార్డు ప్రతీ భారతీయుడికి అత్యంత ముఖ్యమైనది. బ్యాంకు పనైనా, ప్రభుత్వ పథకానికి, ఉద్యోగానికి దరఖాస్తు చేయాలన్నా, ఇంకా అనేక విషయాలకు ఆధార్ ప్రామాణిక పత్రం. వ్యక్తిగత వివరాల ధ్రువీకరణ కోసం ఇది చాలాచోట్ల ఉపయోగపడుతుంది. అందుకే ఆధార్ కార్డులో సరైన సమాచారం ఉండేలా జాగ్రత్తపడాలి. ఒకవేళ ఆధార్ కార్డులో ఏదైనా తప్పుడు సమాచారం ఉంటే వెంటనే సరి చేయించుకోవాలి. దీనివల్ల ఎలాంటి సమస్యలూ ఎదురుకాకుండా చూసుకోవచ్చు. ఈ క్రమంలోనే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే ఏం చేయాలి అనే సందేహం ఎంతోమందికి వస్తుంటుంది. అయితే, ఇలాంటి వారు జనన ధ్రువీకరణ పత్రం, పదోతరగతి మార్కుల షీట్‌లను సమర్పించి పుట్టిన తేదీ వివరాలను ఆధార్ కార్డులో సరిచేయించుకోవచ్చు. కానీ, ఈ రెండు పత్రాలూ లేని వాళ్లు ఏం చేయాలి అయితే, ఇలాంటి వారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా వివరాలను సరి చేసుకోవచ్చు అదెలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఆధార్ కార్డులో పుట్టిన తేదీని ఎక్కడ మారుస్తారుఆధార్ కార్డుల నిర్వహణకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ యూనిక్ ఐడెంటిటీ అథారిటీ ఆఫ్ ఇండియా ఇందులోకి వెళ్లి, సెల్ఫ్ సర్వీస్ అప్‌డేట్ పోర్టల్ ద్వారా మన పుట్టిన తేదీ వివరాలను మార్చుకోవచ్చు. ఈక్రమంలో పుట్టిన తేదీ సమాచారాన్ని అధికారికంగా ధ్రువీకరించే ఒక సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలి. వెబ్‌సైట్‌లో ఇదంతా సొంతంగా చేసుకోవడం గజిబిజిగా అనిపిస్తే సమీపంలోని మీ సేవా కేంద్రానికి లేదా ఆధార్ కేంద్రానికి వెళ్లి పుట్టిన తేదీని మార్చుకోవచ్చు. సమీపంలోని పోస్టాఫీసులోనూ దీనికి సంబంధించిన సేవను మీరు పొందొచ్చు.పత్రాలు లేకుండా ఆధార్ కార్డులో పుట్టిన తేదీని ఎలా మార్చాలి?ఆధార్ కార్డులో పుట్టిన తేదీ వివరాలను మార్చడానికి సాధారణంగా జనన ధ్రువీకరణ పత్రం, హైస్కూల్ లేదా ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లను సమర్పించాలి. ఒకవేళ ఈ పత్రాలు లేకుంటే మెడికల్ సర్టిఫికెట్‌ను పొందడం ద్వారా పుట్టిన తేదీని మార్చుకోవచ్చు. చెల్లుబాటు అయ్యే ఇతరత్రా డాక్యుమెంట్స్‌ను కూడా ఇందుకు వాడుకోవచ్చు. ఇందుకోసం ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, పాన్ కార్డులను కూడా ఉపయోగించొచ్చు. వీటిలో ఏదైనా ఒకటి సమర్పిస్తే సరిపోతుంది. ఈ డాక్యుమెంట్లలో సరైన పుట్టిన తేదీ ఉంటే వాటి ప్రకారం ఆధార్ ఇది చాలాచోట్ల ఉపయోగపడుతుంది. అందుకే ఆధార్ కార్డులో సరైన సమాచారం ఉండేలా జాగ్రత్తపడాలి. ఒకవేళ ఆధార్ కార్డులో ఏదైనా తప్పుడు సమాచారం ఉంటే వెంటనే సరి చేయించుకోవాలి. దీనివల్ల




ఎలాంటి సమస్యలూ ఎదురుకాకుండా చూసుకోవచ్చు. ఈ క్రమంలోనే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే ఏం చేయాలి అనే సందేహం ఎంతోమందికి వస్తుంటుంది. అయితే, ఇలాంటి వారు జనన ధ్రువీకరణ పత్రం, పదోతరగతి మార్కుల షీట్‌లను సమర్పించి పుట్టిన తేదీ వివరాలను ఆధార్ కార్డులో సరిచేయించుకోవచ్చు. కానీ, ఈ రెండు పత్రాలూ లేని వాళ్లు ఏం చేయాలి అయితే, ఇలాంటి వారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా వివరాలను సరి చేసుకోవచ్చు అదెలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఆధార్ కార్డులో పుట్టిన తేదీని ఎక్కడ మారుస్తారుఆధార్ కార్డుల నిర్వహణకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ యూనిక్ ఐడెంటిటీ అథారిటీ ఆఫ్ ఇండియా ఇందులోకి వెళ్లి, సెల్ఫ్ సర్వీస్ అప్‌డేట్ పోర్టల్ ద్వారా మన పుట్టిన తేదీ వివరాలను మార్చుకోవచ్చు. ఈక్రమంలో పుట్టిన తేదీకార్డులో పుట్టిన తేదీ సమాచారాన్ని సవరిస్తారు. గురించి తెలుసా ఈ రెండింటి మధ్య తే

# ఈవీలపై మెర్సిడెస్ బెంజ్ ఫోకస్




జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ క్రమంగా తన పంతాను మార్చుకుంటున్నది. లగ్జరీ కార్లతోపాటు విద్యుత్‌తో నడిచే వాహనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే కొన్ని వాహనాలను విడుదల చేసినప్పటికీ ఇక నుంచి విడుదలయ్యేవాటిలో వీటికి అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో సంతోష్ అయ్యర్ తెలిపారు. కంపెనీ ఎండీ, సీఈవో సంతోష్ అయ్యర్ జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ క్రమంగా తన పంతాను మార్చుకుంటున్నది. లగ్జరీ కార్లతోపాటు విద్యుత్‌తో నడిచే వాహనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే కొన్ని వాహనాలను విడుదల చేసినప్పటికీ ఇక నుంచి విడుదలయ్యేవాటిలో వీటికి అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో సంతోష్ అయ్యర్ తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ, ఏపీలలో ఈవీ కార్లకు ఆదరణ క్రమంగా పెరుగుతున్నదని, ఇది వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహదం చేయనున్నదన్నారు. కంపెనీ మొత్తం విక్రయాల్లో ఈవీల వినిమయం చాలా తక్కువగా ఉన్నదని, ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నదన్నారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ మార్కెట్లోకి 40 కొత్త మాడళ్లను విడుదల చేయనున్నట్టు ప్రకటించిన ఆయన..వీటిలో కొన్ని దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు.ఎరోవైపు, ద్వితీయ శ్రేణి నగరాలతోపాటు తృతీయ శ్రేణి నగరాలపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. ఇటీవలకాలంలో మెట్రో నగరాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లోనూ లగ్జరీ కార్ల అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయన్నారు.

# పెట్టుబడి లేకుండానే వ్యాపారం.. 'డబ్ల్యూకామర్స్' వెల్లడి




సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదు..అంతేకాదు పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చునని డిజిటల్ కామర్స్ సేవల సంస్థ డబ్ల్యూకామర్స్ వెల్లడించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించుకోవచ్చును. సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదు..అంతేకాదు పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చునని డిజిటల్ కామర్స్ సేవల సంస్థ డబ్ల్యూకామర్స్ వెల్లడించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించుకోవచ్చును. విక్రేతల పేరుతో కంపెనీ ఒక ఆన్‌లైన్ స్టోర్‌ను క్రియేట్ చేస్తున్నది. సోషల్ మీడియాలో ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు సంబంధించి లింక్/క్యూఆర్‌కోడ్‌ను పోస్ట్ చేయడం లేదా బంధువులు, స్నేహితులకు షేర్ చేసిన చాలు.కంపెనీ ఆఫర్ చేసే ఉత్పత్తులను ఎవరు కొనుగోలు చేసినా..విక్రేతకు 20-40 శాతం వరకు లాభం రానున్నది. ఇలా బుకింగ్ చేసుకున్న వస్తువుల డెలివరీ బాధ్యతలను కంపెనీ తీసుకుంటుందని డబ్ల్యూకామర్స్ కో-ఫౌండర్, సీవోవో శ్రీధర్ శ్రీరామనేని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 22 వేలకు పైగా యాక్టివ్ ఆన్‌లైన్ స్టోర్స్ ఉన్నాయన్నారు. హెల్త్, వెల్‌నెస్, బ్యూటీ, పర్సనల్ కేర్, హెూమ్ ఎసెన్షియల్ విభాగాలకు చెందిన 40కి పైగా బ్రాండ్ నుంచి 600కి పైగా ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు.

# మళ్లీ 26వేలకు నిఫ్టీ దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో



కొనసాగుతున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 388.17 పాయింట్లు లేదా 0.46 శాతం ఎగిసి 84,950.95 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 84,988.09 స్థాయిని తాకింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 388.17 పాయింట్లు లేదా 0.46 శాతం ఎగిసి 84,950.95 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 84,988.09 స్థాయిని తాకింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 103.40 పాయింట్లు లేదా 0.40 శాతం ఎగబాకి మరోసారి 26 వేల స్థాయి ఎగువకు చేరి 26,013.45 వద్ద నిలిచింది.దీంతో సూచీలు వరుసగా ఆరో రోజూ లాభాల్లో స్థిరపడినైట్టైంది. దేశీయ సంస్థాగత మదుపరులు పెద్ద ఎత్తున జరిపిన కొనుగోళ్లే ఈ ర్యాలీకి కారణమని ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను మిడ్‌క్యాప్ సంస్థలు ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను వెల్లడిస్తుండటం కూడా కలిసొస్తున్నదని చెప్తున్నారు.

# ప్రైవేట్‌కే బ్యాటరీ ప్లాంట్లు రాష్ట్రంలో కొత్తగా 1500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ




ఎనర్జీ సిస్టం (బెస్) పవర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. వీటిలో మహేశ్వరంలో 750 మెగావాట్లు, చౌటుప్పల్‌లో 750 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతినిస్తూ జీవోను జారీచేసింది. రాష్ట్రంలో కొత్తగా 1500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ ఎనర్జీ సిస్టం (బెస్) పవర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. వీటిలో మహేశ్వరంలో 750 మెగావాట్లు, చౌటుప్పల్‌లో 750 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతినిస్తూ జీవోను జారీచేసింది. అయితే ట్రాన్స్‌కోకు చెందిన సబ్‌స్టేషన్ స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయనుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. బిల్డ్ ఓన్ ఆపరేట్ (బీవోవో) పద్ధతిలో వీటిని నివ్వయాన్ని సర్కారు పెంచింది. రూ. 168.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. మాడల్ సోలార్ మండలాలు, గ్రామాలు, అగ్రికల్చర్ పంపుసెట్ల ఏర్పాటుకు గతంలో రూ. 775.01 కోట్లుంటే, తాజాగా రూ. 943.47 కోట్లకు పెంచారు. ప్లాంట్లను ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం, సామర్థ్యాన్ని 5 కిలోవాట్స్ నుంచి 7.5 కిలోవాట్స్ పెంచడంతో అదనపు నిధులు అవసరమేర్పడగా ప్రభు త్వం పరిపాలనా అనుమతులిచ్చింది.




## భీమ్లానాయక్ భామతో బాలకృష్ణ స్టెప్పులు..

# అఖండ 2 నుంచి జాజికాయ సాంగ్ ఆన్ ది వే

టాలీవుడ్ హిట్ కాంబినేషన్స్‌లో టాప్‌లో ఉంటారు బాలకృష్ణ  బోయపాటి శీను ఈ ఇద్దరి కలయికలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2 తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎస్ థమన్ అండ్ బాలయ్య టీం మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ చేసింది. తాజాగా మేకర్స్ అఖండ 2 సెకండ్ సింగిల్ జాజికాయ జాజికాయను నవంబర్ 18న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ జరుగనుంది. ఈ పాటలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తామీనన్ బాలకృష్ణతో కలిసి డ్యాన్స్ చేయనుంది. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోయేలా కలర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు సాంగ్ లుక్ పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇక సీక్వెల్‌లో ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు థమన్ షేర్ చేసిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. అఖండ 2ను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఘట్టమనేని వారసుడి ఫస్ట్ సినిమా.. హీరోయిన్‌ను ప్రకటించిన మేకర్స్

ఘట్టమనేని వారసుడు జయకృష్ణ ( ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు)కు జోడీగా  బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రాషా టాండానీ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ఆర్‌ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల దర్శకుడు  అజయ్ భూపతి  ఈ ప్రాజెక్ట్ గురించి కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా హీరోయిన్ పోస్టర్‌ను ఆయన షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్  చిత్రం 'అజాద్'లో ఓ కీలకపాత్రలో నటించి, మెప్పించిన రాషా టాండన్ ఇప్పుడు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుంది. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎమోషనల్ లవ్ స్టోరీతో అజయ్ భూపతి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జయకృష్ణ, రషా టాండన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలంటే కొంత కాలం ఆగాల్సిందే.




## ఆకట్టుకునేలా 'దండోరా' టీజర్

రీసెంట్ టైంలో తెలంగాణ బ్యాక్ డ్రాప్ స్టోరీతో చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి మరో మూవీ 'దండోరా'. శివాజీ, బిందుమాధవి, నవదీప్, రవికృష్ణ, నందు తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం.. డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఇప్పటినుంచే ప్రమోషన్ మొదలుపెట్టేశారు. అడివి శేష్ చేతుల మీదుగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. తెలంగాణలోని ఓ పల్లెలో ఒకరు చనిపోతారు. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. గతంలో ఇలానే చావు చుట్టూ జరిగే కథతో 'బలగం' తీశారు. అది ఓవైపు కామెడీగా సాగుతూనే చివరలో ఎమోషనల్ చేసింది. 'దండోరా' మాత్రం సీరియస్ డ్రామాలా అనిపిస్తుంది. అలానే ఇందులో ప్రేమకథ, వేశ్య స్టోరీ, సర్పంచ్ స్టోరీ లాంటి ఉపకథలు కూడా కనిపించాయి.






# ఇక ఊరుకునేది లేదు..

స్టార్ కిడ్ మంచు లక్ష్మి చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ ఇండస్ట్రీకి చెందిన వారందరితో పరిచయాలున్నాయి. ప్రగ్యా జైస్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి హీరోయిన్లతో పాటు మరికొందరు ఈమెకు క్లోజ్ ఫ్రెండ్స్ అన్న విషయం తెలిసిందే. నిత్యం వెకేషన్లకు వెళ్తూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అవి కాస్త సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలోనే వైరల్ అవుతుంటాయి. కానీ గత కొద్ది కాలంగా ఈ ముగ్గురు ఎవరి లైఫ్‌లో వాళ్లు ఫుల్ బిజీగా ఉండటం వల్ల ట్రిప్పులకు వెళ్లడం లేదు. ఇటీవల ఒకేచోట కనిపించిన దాఖలాలు కూడా లేవు. దీంతో వీరి మధ్య గొడవలు వచ్చినట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మంచు లక్ష్మి రకుల్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని చెప్పింది. "మా ఇద్దరి జీవితాల్లోనూ చాలా మార్పు వచ్చింది. నేను ముంబైకి మకాం మార్చాను. రకుల్ పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేస్తోంది. మా ఇద్దరి జీవితాల్లో మార్పు సహజం. నాకంటే రకుల్ పూర్తిగా మారిపోయింది. చిన్న ప్లాన్‌ను అయినా తన భర్తకు చెప్తుంది. నేను జాకీని అడిగి చెప్తా అంటుంది. ఎప్పుడూ ఏం అడిగినా పదే పదే ఆమె భర్తకు చెప్పాలని చెప్తుంది. ఇది కొత్తగా పెళ్లైన వారిలో కనిపించే విషయం కాబట్టి మరో ఏడాది పాటు ఓపికపడతాను. ఆ తర్వాత ఖచ్చితంగా స్ట్రాంగ్‌గానే దండిస్తా. వార్నింగ్ కూడా ఇస్తాను" అని సరదాగా చెప్పింది.



## శివ వైబ్స్ రీక్రియేట్ చేస్తున్న నాగార్జున..

## ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి?

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. '1989 నాటి కాలం నుండి 2025 వరకు%ౌ% అతడి తేజస్సు సున్నితంగా గాలిలా ప్రయాణిస్తుంది అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332